

పేకాట క్లబ్‌లు కాదు పాలన కావాలి

గణపవరం సభలో పవన్ కల్యాణ్


గణపవరం సభలో..

- ఉంగుటూరు వైసీపీ గూండాల తాటతీస్తా..
- స్వచ్ఛమైన గోదావరి జలాలు అందిస్తాం
- కొల్లేరు భూముల రీసర్వే చేస్తాం
- ఆక్వా రైతులకు అండగా నిలబడతాం.. పూర్వ వైభవం తెస్తాం
- ఇంటిముందు రోడ్డు వేసుకోలేని ఎమ్మెల్యే మనకెందుకు..?


సభలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మహేష్ యాదవ్, ధర్మరాజులతో పవన్ కల్యాణ్

ఏలూరు/గణపవరం/నిడమర్రు ఏప్రిల్ 29 (ఆంధ్ర జ్యోతి) : 'పేకాట క్లబ్‌ల మీద ఉన్న శ్రద్ధ పాలనపై లేదు' అంటూ జనేన అధినేత పవన్‌కళ్యాణ్ ఎద్దేవా చేశారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలలో సోమవారం వారాహి విజయ యాత్ర సభలు అశేష జనవాహిని మధ్య జరిగాయి. గణపవరం సభలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనను ఎండగట్టారు. 'వాసు బాబు వద్దు.. వైసీపీ పాలన వద్దు'.. అంటూ సభికులతో అనిపించారు. 'తన ఇంటిముందు రోడ్డు వేసుకోలేని ఎమ్మెల్యే వాసుబాబు మనకేం చేస్తాడు. ఇది పేకాట ప్రభుత్వం. చుట్టూరా గోదావరి జలాలు ఉన్నా తాగడానికి గుక్కెడు నీళ్ళు దొర కని పరిస్థితి ఉంది. గోదావరి నది నుంచి గ్రామాలకు తాగునీటి సదుపాయం కల్పిస్తాం. గణపవరంలో జనసేనకు ఓటేస్తే అంతు చూస్తామనే వైసీపీ నాయకుల తాట తీస్తా. వైసీపీ గుండాల తాటాకు బెదిరింపులకు లొంగేది లేదు. ఏ స్వార్థం లేకుండా ఉండే వాడే జనసైనికుడు. ఓటేస్తే వేళ్ళు తీసేస్తే.. వారి చేతులు తీస్తాం. వైసీపీ గుండాలను రోడ్లపై పరిగెత్తిస్తాం. మాకు భయం లేదు. ప్రజాస్వామ్యానికి గౌరవం ఇవ్వండి. పెదనింద్రకొలను భీమేశ్వరస్వామి ఆలయ భూముల లీజులు కట్టడం లేదని దేవుడి మాన్యాలు తినేవాడి తలలు తెగిపోతాయని చాణుక్యుడు చెప్పాడు.. జాగ్రత్తగా ఉండండి. వైఎస్ఆర్ హయాంలో కొట్టేసిన జిరాయితీ చెరువులకు ఇప్పటికీ పరిహారం అందలేదు. కొల్లేరు లెక్కలు తేలిస్తే పదివేల ఎకరాలు మిగులుతాయి. వాటిని పేదలకు పంచవచ్చు. కలుషిత జలాలు అరికట్టి కొల్లేరుకు కాపాడుకుందాం. వైసీపీ హయాంలో వంతెనలు , కల్వర్టులు దెబ్బతిన్నాయి. గుండుగొలను, నారాయణపురం, గణపవరం వంతె నలను పునర్‌నిర్మిస్తాం. ఊరూర మద్యం ఉందికానీ మంచినీరే ఇవ్వట్లేదు.



నియోజవర్గంలో గల 81 గ్రామాల్లో 64 గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అంద ట్లేదు. పత్సమట్ల ధర్మరాజు తన ఫౌండేషన్ ద్వారా సొంత డబ్బులతో తాగునీరు అందిస్తున్నారు. ఆక్వా ఫీడ్, సీడ్ ధరలు పెంచేసి సర్వనాశనం చేశారరు. 2015లో రొయ్య ఫీడ్ బస్తా రూ.1650 ఉంటే నేడు రూ.2700లకు పెంచి రైతులను నట్టేట ముంచేసింది ఈ ప్రభుత్వం. సబ్సిడీలు పోయాయి. ఆక్వా టాక్స్‌ను జగన్ దోచేస్తున్నాడు. పోలవరం కుడి కాల్వ గట్లను ఈ ఎమ్మెల్యే మనుషులు తవ్వుకుపోయి మట్టిని అమ్మేసుకుంటు న్నారు. ఈ నియోజక వర్గమంతా గజానికో గొయ్యిలతో రోడ్లు ఉన్నాయి. రోడ్డు వేయ లేని ఇంకా జగన్‌నే కావాలంటారా'.. అని స్థానికు లను ప్రశ్నించగా వద్దు వద్దు అని సమాధానం చెప్పా రు. ఉంగుటూరు అసెంబ్లీ అభ్యర్థి పత్స మట్ల ధర్మరాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఆక్వా వరి రైతులను మోసం చేసిందన్నా రు. ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి మోసం చేశాడని,



కొల్లేరు గ్రామాలను తాగునీరు లేదు. ప్రజలకు సేవ చేయాలనే తలంపు రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్‌కు మనం అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఎంపీ కూటమి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ మాట్లాడుతూ చెల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తాడన్నారు. ఏలూరు పార్లమెంటరీ నియోజ వర్గ అభివృద్ధి బాధ్యత నాదని, తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, ఉంగుటూరు నియోజకర్గ సమన్వయ కర్త వట్టి పవన్ కుమార్, జిల్లా బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీరాణి, తోట శ్రీను, ఘంటా అన్నవరం, ఇందుకూరి రామకృష్ణంరాజు, కూసంపూడి సురేంద్ర, సరిపల్లె చిన్నా, వంగా రఘు, చింతలపాటి బాసిరాజు, వాసురాజు తదితరులు పాల్గొన్నారు.



జన ప్రభంజనం

గణపవరం/పెంటపాడు, ఏప్రిల్ 29 : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి గణపవరం మూడురోడ్ల సెంటర్‌లో జరిగిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వారాహి యాత్ర జన ప్రభంజనంతో సాగింది. పవన్‌కల్యాణ్ ఐదు గంటలకు వస్తానన్న సమాచారంతో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి శ్రేణులతో పాటు రైతులు, కూలీలు, మహిళలు చేతివృత్తుల వారు ముఖ్యంగా యువతీ, యువకులు పవన్ కల్యాణ్ రాక కోసం మండుటెండలో వేచి ఉన్నారు. అయితే 2 గంటలు ఆలస్యంగా ఏడు గంటలకు జగన్నాథపురంలో హెలిప్యాడ్ నుంచి ఓపెన్ టాప్ కారులో బయల్దేరి గణపవరంలోని బొబ్బిలి వంతెన పైనుంచి సెంటర్‌కు ప్రజలకు అభివాదం చేస్తూ తరలి వచ్చారు. దారిలో మహిళలు పువ్వులు విరజిమ్ముతూ పవన్‌కు స్వాగతం పలికారు. భీమవరం రహదారిలో వారాహి వాహనంపై నుంచి గంట సేపు పవన్‌కల్యాణ్ చేసిన ప్రసంగం అన్ని వర్గాలను ఆకట్టుకుంది. యువతి, యువకులు. తొలుత హెలిప్యాడ్ వద్ద కూటమి నేతలు పవన్‌కు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. గణపవరంలో సభ ముగించుకుని తాడేపల్లిగూడెం నియోజవర్గంలో ప్రవేశించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు నియోజకవర్గంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. పూలవర్షం కురిపించారు. తొలుత పెంటపాడు మండలంలో ప్రవేశించిన పవన్‌కల్యాణ్‌కు చిలకంపాడు లాకుల వద్ద అభిమానులు ఘన స్వాగతం పలికారు. ముదునూరు, పెంటపాడు కాలేజ్ సెంటర్, తాడేపల్లిగూడెం రేలంగి సెంటర్, పోలీస్ ఐలాండ్ వద్ద స్వాగతం పలికేందుకు వచ్చిన అభిమానులకు అభివాదం చేస్తూ సభాప్రాంగణం వద్దకు చేరుకుని ప్రసంగించారు.

పోటీలో వీరే..!

- బరిలో మిగిలింది ఎంపీకి 13.. ఎమ్మెల్యేలకు 86 మంది
- ముగిసిన నామినేషన్ ఉపసంహరణ.. గుర్తుల కేటాయింపు



బరిలో నిలిచిన ఎంపీ/ఎమ్మెల్యే అభ్యర్థులు	
ఏలూరు ఎంపీ	13
1.ఉంగుటూరు	12
2.దెందులూరు	15
3.ఏలూరు	14
4.పోలవరం	12
5.చింతలపూడి	8
6.నూజివీడు	10
7.కైకలూరు	15
మొత్తం	86
నరసాపురం ఎంపీ	21
1.ఆచంట	9
2.పాలకొల్లు	15
3.నరసాపురం	11
4.భీమవరం	15
5.ఉండి	13
6.తణుకు	13
7.తాడేపల్లిగూడెం	13
మొత్తం	89

ఏలూరు, ఏప్రిల్ 29 (ఆంధ్ర జ్యోతి):జిల్లాలోని ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గానికి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 99 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసి పోటీలో వున్నారని కలెక్టర్ వై.ప్రసన్నవెంకటేష్ తెలిపారు. నామినేషన్ల పూర్తిస్థాయి వివరాలను కలెక్టర్ సోమవారం తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి 13 మంది, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 86 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా మొత్తం 11 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 17 నామినేషన్లు దాఖలు కాగా వాటిలో నాలుగు దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించగా 13 నామినేషన్లు అర్హత నామినేషన్లు గుర్తించామన్నారు. నామినేషను ఎవరూ ఉపసంహరించని కారణంగా 13 మంది అభ్యర్థులు తుది జాబితాలో ఉన్నారన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉపసంహరణల అనంతరం 86 మంది అభ్యర్థులు తుది జాబితాలో వున్నారన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 12 మంది, దెందులూరులో 15 మంది, ఏలూరులో 14 మంది, పోలవరంలో 12 మంది, చింతలపూడిలో 8 మంది, నూజీవీడులో 10 మంది, కైకలూరులో 15 మంది తుది జాబితాలో ఉన్నారన్నారు. అన్ని నియోజకవర్గాల్లోనూ నోటాతో కలిపి మొత్తం అభ్యర్థుల సంఖ్య 16 కన్నా ఎక్కువ లేని కారణంగా ఒక ఈవీఎం (బ్యాలెట్ యూనిట్) సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 18,465 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వీరంతా మే 4, 5వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవచ్చన్నారు. వీరుకాక హోంఓటింగ్ విధానం ద్వారా జిల్లాలో 4,500 మందిని గుర్తించామని, వీరిలో 917 మంది కదలలేని స్థితిలోని వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల ఇంటికి వెళ్లి వారు ఓటుహక్కు వినియో గించుకునేందుకు సుముఖత వ్యక్తం చేయగా అందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

రూ.14.09 కోట్ల నగదు, వస్తువుల సీజ్

జిల్లాలో ఇంతవరకు రూ.14.09 కోట్ల విలువైన నగదును, వస్తువులను సీజ్ చేశామని, వీటిలో రూ.2.20 కోట్ల నగదు, రూ.1.63 కోట్ల విలువైన మద్యం, రూ.10.30 కోట్ల విలువైన బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేశారని, సీజ్ చేసిన వాటికి సంబంధించి సరైన ఆధారాలు సమర్పించిన 24 గంటల్లో వారి నగదు, వస్తువులు అప్పగిస్తారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకు 2,343 అనుమతులు మంజూరు చేయడంతో పాటు సీ-విజిల్ ద్వారా జిల్లాలో అందిన 459 ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించారన్నారు. జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ నేర చరిత్రకు సంబంధించి సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పోలింగ్ తేదీలోగా మూడు ప్రచురించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి విడత మే 3వ తేదీలోగా, రెండవ ప్రచురణ మే 4 నుంచి 7వ తేదీలోగా, మూడవ విడత ప్రచురణ మే 8వ తేదీ నుంచి 11వ తేదీలోగా చేయాలని కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు.

రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

ఏలూరు సిటీ, ఏప్రిల్ 29 : సాధారణ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.కృష్ణకాంత్ పాఠక్, ఎస్‌పి రామన్‌ల సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. జిల్లా పరిధిలోని 1,751 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించామన్నారు. 1,962 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,926 మంది ఏపీవోలు, 6,689 మంది ఇతర పోలింగ్ సిబ్బంది కలిపి మొత్తం 10,541 మందిని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కేటాయించామన్నారు. మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని బూత్‌ల వారీగా కేటాయిస్తామన్నారు. డీఆర్వో పుష్పమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి : ఎస్పీ

ఏలూరు క్రైం, ఏప్రిల్ 29 : అధికారులు విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమ్మవంతంగా ఎలక్షన్ కమిషన్ నియమనిబంధనలు అనుసరించి విధులు నిర్వర్తించాలని ఎస్పీ మేరీ ప్రశాంతి అన్నారు. జిల్లాలో ఉన్న ఎస్ఈబీ అధికారులతో ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మేరీ ప్రశాంతి, ఎస్ఈబీ ఏఎస్పీ సూర్యచంద్రరావు సమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ రవాణా జరిగే నగదు, మద్యాన్ని నివారించాలన్నారు.

ఐదేళ్లలో సర్వనాశనం

- జగన్ పాలనపై పీసీసీ చీఫ్ షర్మిల ఫైర్
- ఎవరైతే ఏంటీ.. దోపిడీకి.. బాలరాజుకు కాకుండా భార్యకు టిక్కెట్‌పై ఆగ్రహం
- రాష్ట్రంలో ఎక్కడికక్కడ దోచేశారు
- ముంపు బాధితులను గాలికి వదిలేశారు
- అధికారంలోకి వస్తే పోలవరం పూర్తి

ఏలూరు/కొయ్యలగూడెం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పోలవరం ఎమ్మెల్యే ఇసుక బలరాజు అంటా. మొత్తం ఇసుక దోచేశాడట. మట్టి మాఫియా చేశాడటా? ఆయనకు చెడ్డపేరు వచ్చిందట. అందుకే ఈసారి టికెట్ ఆయన భార్యకు ఇచ్చారట. ఎవరైతే ఏంటి దోపిడీకి.. జగన్ గారు వచ్చారు, ఎన్నో హామీలు ఇచ్చారు. కాని చేసింది ఏంటి?' అంటూ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల నిప్పులు చెరిగారు. కేవలం ఈ ఐదేళ్లల్లో చెప్పింది ఒకటి, చేసింది ఒకటంటూ నిష్టూరమాడారు. పోలవరం నిర్వాసితులకు తీరని అన్యాయమే మిగిలిందని, పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసినా నిరుపేదలకు జరగాల్సింది ఇదేనా ? చేయాల్సింది ఇదేనా ? జగన్‌రెడ్డి ఎన్నో మాటలు చెప్పాడంటూ షర్మిల దుయ్యబట్టారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యాయ్ బస్సుయాత్ర నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జగన్ పాలనకు, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనకు పొంతన ఏమిటంటూ నిలదీశారు. రైతుల పరిహారం విషయంలోనూ మోసం చేశారని, ఏ ఒక్క విషయంలోనూ వారికి న్యాయమే జరగలేదని, కేవలం మాటలతో సరిపెట్టి హామీలకు కోటలు కట్టారని తప్పుపట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో వేల కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేశారు. సర్వం ధారపోశారు. వీరందరికి జగన్ ఎన్నో హామీలు ఇచ్చారు. కాని ఒక్కటి కూడా నిలబెట్టుకోలేకపోవడానికి కారణం ఏమిటని నిలదీశారు. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నిర్వాసితులకు సీఎం జగన్ పదేపదే ఆశ చూపించినా ఎకరానికి రూ.10 లక్షల పరిహారాన్ని షర్మిల ప్రస్తావించారు. హామీ ఇచ్చినట్టుగానే ఒక్క ఎకరాకి అయినా రూ.10 లక్షలు ఇచ్చారా.. అంటూ నిలదీశారు. పరిహారం ఒక్కటే కాకుండా పునరావాసం విషయంలోనూ జగన్ మాట నిలబెట్టుకోలేదని వారికి కట్టి ఇస్తానన్న కాలనీలు ఎక్కడ..? అన్నింటా మోసం చేశారంటూ విరుచుకుపడ్డారు. పోలవరం ప్రధాన సమస్యగా ఆమె పదేపదే ప్రస్తావన తెస్తూ వైసీపీ ప్రభుత్వ చర్యలను నిలదీసే ప్రయత్నం చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని, తాము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా నిర్మించి చూపెడతామని ప్రకటించారు. ప్రత్యేకించి ప్రాజెక్టు ముంపు బాధితులు ఇప్పటి వరకు అన్యాయానికి గురవుతూ వచ్చారని, అదే కాంగ్రెస్ వస్తే వీరందరికి పక్కాగా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేకించి పదేళ్ల ప్రత్యేకహోదా, రాష్ట్రా నికి కాంగ్రెస్ ఇస్తుందంటూ భరోసా ఇచ్చారు. రూ.2 లక్షల రుణమాఫీని రైతులకు అమలు చేస్తామని, 2.25 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని షర్మిల అన్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వం పోలవరం కడతానని మోసం చేసిందని, ఈ విషయాన్ని రైతులు, అన్ని వర్గాలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ సమస్య వెన్నాడుతుంటే డీఎస్సీకి బదులు దగా డీఎస్సీని ఇచ్చారని తప్పుబట్టారు. సిద్ధం సభలను ఎద్దేవా చేశారు. ఏం చేశాడని సిద్ధం.. సిద్ధం అంటూ ముందుకు వస్తున్నారని తప్పుబట్టారు.


షర్మిల సభకు హాజరైన జనం


కొయ్యలగూడెం సభలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

స్థానిక సమస్యలను ప్రధానంగా ప్రస్తావన తెచ్చారు. ఎమ్మెల్యే బాలరాజు వ్యవహారశైలిని తప్పుపట్టారు. ఆయనదంతా ఇసుక దోపిడేనని నిలదీశారు. ఆయనకు కాకుండా ఆయన భార్యకు టిక్కెట్ ఇస్తే పోలవరంలో తేడా ఏంటంటూ ప్రశ్నించారు. జరిగేది అంతా దోపిడీ కాదా? అంటూ నిలదీసినప్పుడు ప్రజలనుంచి స్పందన వచ్చింది.

షర్మిల సభకు తరలి వచ్చిన జనం

వైఎస్ షర్మిల సభకు నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. గిరిజన మండలాల నుంచి గిరిజనులు, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, కమ్యూనిస్టు పార్టీల నాయకులు తరలివచ్చారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వెల సృజన, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, కాంగ్రెస్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు దారం సత్తిరాజు, మద్దాల ప్రసాద్, ముప్పిడి చినబాబు, కూనపం రాజ రత్నం, రైతు కూలీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, అన్ని మండలాల కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పింఛన్లు లేవు..!

- మేనెలలో బ్యాంక్ ఖాతాకు పింఛన్ సొమ్ము జమ
- లబ్ధిదారుల్లో పలు అనుమానాలు

ఏలూరు సిటీ, ఏప్రిల్ 29 : మేనెల సామాజిక పింఛన్‌ల కోసం ఏ ఒక్క పెన్షనర్ సచివాలయానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సోమవారం స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,69, 886 మంది పింఛన్‌దారులకు రూ.80.63 కోట్లు రెండు విధానాల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అందులో ఒకటి పింఛన్‌దారుని ఆధార్ కార్డుకు అనుసంధానమైన బ్యాంక్ ఖాతాకు నేరుగా డీబీటీ ద్వారా జమ చేయబడుతుందన్నారు. జిల్లాలో 2,05,548 మందికి (77.5 శాతం) రూ. 61.67 కోట్లు నగదు జమ అవుతుందన్నారు. అదే విధంగా డీబీటీ ద్వారా జమ కాని మిగిలిన లబ్ధిదారులు 64,338 మందికి (22.5 శాతం) రూ. 18.96 కోట్లు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ పంపిణీ చేస్తారన్నారు. దివ్యాంగులు, తీవ్రమైన వ్యాధులు కేటగిరి కింద పింఛన్‌లు ఉన్న వారికి ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారన్నారు. ఎవరికి బ్యాంక్ అకౌంట్‌కు జమ చేయబడుతుంది, ఎవరికి ఇంటింటికీ అందజేస్తారన్న వివరాలు గ్రామ /వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామన్నారు. హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. బ్యాంకు ఖాతాలకు జమ చేయబడిన మొత్తాల్లో రిజెక్ట్ అయిన వాటికి మళ్ళీ ఇంటింటికీ తిరిగి పింఛన్ పంపిణీ చేస్తారన్నారు.

సచివాలయాల వద్ద పడిగాపులు..

ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఏప్రిల్‌లో సచివాలయాల ద్వారా పింఛన్లు అందజేశారు. మంచంమీద ఉన్న వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి మాత్రం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈక్రమంలో వృద్ధులు సచివాలయాల వద్ద పింఛన్ తీసుకోవడానికి గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. తాజాగా ఆధార్‌తో బ్యాంక్ ఖాతా అనుసంధానమైన వారికి మాత్రం వారి బ్యాంక్ ఖాతాల్లో మే నెల పింఛన్ సొమ్ములను జమ చేస్తామని చెబుతున్నా, అందరి బ్యాంకు ఖాతాలు ఆధార్‌కు అనుసంధానం కాలేదని తెలుస్తోంది.

కూటమిదే పైచేయి..

- ఇదే టీడీపీ అధినేత చంద్రబాబు వ్యూహం
- ఎప్పటికప్పుడు అభ్యర్థులకు దిశా నిర్దేశం
- ప్రత్యర్థి పార్టీల ఎత్తుగడలపై ఎదురుదాడి
- ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ దూకుడుపై సంతృప్తి
- నేడు దెందులూరుకు టీడీపీ అధినేత చంద్రబాబు



(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

ఏలూరు లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో కూటమి అభ్యర్థులు ప్రచారంలో వడివడిగా ముందుకు సాగుతున్నారు. ప్రత్యర్థి పార్టీల నుంచి ఎదురవుతున్న సవాళ్ళను ఖాతరు చేయకుండా ముందుకు దూసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడికక్కడ ఆరోపణలు, విమర్శలు తిప్పికొడుతూనే ఉన్నారు. ఎంపీ అభ్యర్థిగా పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ ఎమ్మెల్యే అభ్యర్థులను కలిసి, ఉమ్మడిగా విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలోనే కూటమి అభ్యర్థుల అందరి విజయాన్ని కాంక్షిస్తూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నేడు దెందులూరులో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో నూటికి నూరుశాతం కూటమి అభ్యర్థు లంతా విజయం అందుకునేలా చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. నియోజక వర్గాల్లో అక్కడక్కడా ఉన్న చిన్న చిన్న పొరపొచ్చాలను తొలగేలా చంద్రబాబు చూడడంతో పాటు అభ్యర్థుల నైతిక బలం రెండింతలయ్యేలా చూశారు. నూజివీడు నియోజకవర్గంలో టీడీపీకి ఒకప్పుడు కన్వీనర్‌గా వ్యవహరించిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తనను కాదని మాజీ మంత్రి కొలుసు పార్థసారథికి టికెట్ ఇవ్వడంతో ఆగ్రహించి, రెబల్ అభ్యర్థిగా రంగంలో దిగేందుకు ప్రయత్నించారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు ఓవైపు కూటమి పక్షాన ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్, ఇంకోవైపు మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు, జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు రంగంలోకి దిగి ముద్దరబోయినను బుజ్జగించి బరి నుంచి తప్పుకునేలా జాగ్రత్త పడ్డారు. ఇప్పుడదే నియోజకవర్గంలో తెలుగుదేశానికి పూర్తిగా కలిసొచ్చే అంశంగా మారింది. పొత్తులో భాగంగా దెందులూరు నియోజకవర్గాన్ని తమకే కావాలంటూ బీజేపీ వారం క్రితం మెలికి పెట్టింది. పార్టీలో ఫైర్‌బ్రాండ్‌గా ఉన్న చింతమనేని అభ్యర్థిత్వాన్ని అప్పటికే ప్రకటించి ఉన్నందున చింతమనేని ప్రభాకర్‌ను వదులుకునే ప్రసక్తే లేదన్నట్టుగా తెలుగుదేశం వ్యూహం అమలు చేసి, చివరకు ప్రభాకర్‌కే పట్టం గట్టేలా చూసింది. ఈ నియోజకవర్గంలో ఉన్న చిన్నా చితక వివాదాలన్నీ పూర్తిగా తొలగిపోయేలా తెలుగుదేశం అధినేత చంద్రబాబు చొరవ తీసుకున్నారు. పోలవరం నియోజకవర్గంలోనూ కూటమిలో కొందరు మాటపంతానికి దిగడంతో కొంతమేర గందరగోళ పరిస్థితి నెలకొంది. దీనిలోనూ చంద్రబాబు జోక్యం చేసుకుని, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌ను పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు రంగంలోకి దిగి, విభేదాలు సమసిపోయేలా చేశారు. చింతలపూడిలోనూ పార్టీ అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ నామినేషన్ విషయంలో వైసీపీ వర్గం వివాదాల నిప్పు రాజేసింది. దీంతో పార్టీ అప్రమత్తమై న్యాయపరమైన అంశాలను తమ పార్టీ నిపుణులు చర్చించి, అనుమానాలకు తెరదించారు. ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో పోలవరం, ఉంగుటూరు జనసేనకు కేటాయించగా కైకలూరును బీజేపీకి కేటాయించారు. ఓవైపు వైసీపీ రకరకాల ఎత్తులు వేయడం, సోషల్ మీడియాలో పార్టీపైనా, పార్టీ అభ్యర్థులపైనా బురద జల్లడం, ఉత్సాహాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు పన్నుతున్న తరుణంలో పార్టీ అధినేత పార్టీ సీనియర్లను, పరిశీలకులను, జోన్ నేతలను అప్రమత్తం చేస్తూ తగిన నివేదికలను రాబడుతున్నారు. జోన్ -2 ఇన్‌చార్జ్ మందలపు రవి తనకున్న పరిధిలో అభ్యర్థులను సమన్వయం చేయడం, పార్టీ ఆదేశాలను వారికి వెంటనే చేరేలా చూడడం.. ఇవన్నీ తక్షణం అమలులోకి వచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తనపై లోకల్, నాన్‌లోకల్ అస్త్రాలను ప్రత్యర్థి పార్టీలు సంధిస్తున్న ఆరోపణలను తిప్పి కొడుతూ ఈ ఐదేళ్ల కాలంలో ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో మీరేం చేస్తున్నారంటూ ధైర్యంగా నిలదీస్తున్న టీడీపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ నిలదొక్కుకోగలిగారని, ఆయన విజయానికి చేరువుగా ఉన్నారని, తెలుగుదేశంతో సహా కూటమిలోని మిగతా పక్షాలు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చాయి. దీనికి తగ్గట్టుగానే మహేష్ యాదవ్ శరవేగంగా అటు ప్రచారంలోనూ, ఇటు ప్రచార మాధ్యమాల్లోనూ దూసుకుపోతున్నారు. నియోజకవర్గాల వారీగా సమస్యలు, వాటికి తాను చేసే పరిష్కారం విపులీకరించి చెప్పడంలో ఆయన ఇప్పటికే సక్సెస్ అయ్యినట్టు అధినేత చంద్రబాబు సంతృప్తితో ఉన్నట్టు సమాచారం.

చంద్రబాబు సభా ఏర్పాట్ల పరిశీలన



దెందులూరు : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 30వ తేదీ మంగళవారం దెందులూరులో పర్యటించనున్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య ఎన్నికల ప్రచార సభలో మాట్లాడనున్నారు. గ్రామంలోని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్‌లో సభా స్థలిని టీడీపీ నాయకులతో కలిసి నూజివీడు డీఎస్పీ ఎం.లక్ష్మయ్య, పెదవేగి సీఐ కొండవీటి శ్రీనివాసకుమార్, దెందులూరు ఎస్ఐ కె.స్వామి సోమవారం సాయంత్రం పరిశీలించారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో హామీలకే రంగులేశారు. పట్టణంలో టిడ్కో ఇళ్లు పేదలకు అందిస్తామని పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారు. అధికారంలో వచ్చి ఇళ్లకు పార్టీ రంగు వేసి ప్రజలను మోసం చేశారు. మంచినీటి ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే మంత్రి అయ్యారు కానీ నియోజకవర్గంలో అంగుళం అభివృద్ధి లేదు. ప్రాజెక్టలన్నీ పెండింగ్‌లో ఉండిపోయాయి. గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రభుత్వ కార్యాలయ భవన నిర్మాణాలు పూర్తి చేయలేకపోయారు. నియోజకవర్గంలో అధ్వాన రహదారులు వైసీపీ పాలనకు అద్దం పడతాయి. ఐదేళ్ల పాలనలో అవినీతి ఆరోపణలు కొండంత.. అభివృద్ధి చిటికెడంత కూడా లేదు. - తాడేపల్లిగూడెం అర్బన్



ఇళ్లేవి జగనన్నా!




ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్రలో టిడ్కో ఇళ్లు ఇస్తానన్నారు. రంగులేసి ఊరుకున్నారు. పట్టణంలో భూగర్భ డ్రెయినేజీ నిర్మిస్తామన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నిర్మిస్తామన్నారు. ఐదేళ్లు గడిచినా వాటి ప్రస్తావనే తేలేదు. గ్రామాల్లో రహదారులు గోతులతో ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోలేదు. మురుగుతో కంపుకొడుతున్నా పట్టనట్లు పదవీ కాలం గడిపేశారు.

రంగు మార్చారు.. అంతే!

- టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను హామీలతో మోసం చేశారు
- సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మాణం గాలికొదిలేశారు
- స్టేడియం ఊసే లేదు
- రహదారులు అధ్వానం
- గ్రామాల్లో మురుగు కంపు

టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లు



వైసీపీ ప్రభుత్వం మార్చిన రంగులు



ఏపీ టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారు. లబ్ధిదారుల బ్యాంకు రుణాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చి రంగు మార్చారు. 300 చదరపు అడుగుల ఇళ్లను మాత్రమే ఉచితంగా ఇచ్చారు. 365, 430 చదరపు అడుగుల ఇళ్ల లబ్ధిదారులకు రూ.3.65 లక్షల భారం పడింది.

నియోజకవర్గంలో అభివృద్ధి జాడ లేదు. హామీలకు రంగులు మార్చడం, ఒకే పనికి రెండు సార్లు శంకుస్థాపన చేయడం, పూర్తి చేసిన పని ఒక్కటి కూడా లేకపోవడం వైసీపీ పాలన ప్రత్యేకం. నియోజకవర్గంలో రహదారులు, డ్రెయిన్లు అధ్వానం. పట్టణ ప్రజలకు తీరని దాహార్తి.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీపై అయోమయం

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం నిధులు కేటాయించింది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించేలా ప్రణాళిక చేసుకున్నారు. ప్రభుత్వం మారిపోవడంతో పట్టణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.

తాడేపల్లిగూడెం పట్టణంలో స్టేడియం నిర్మిస్తామంటూ జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. దానిని నిర్మించలేదు. అంతేకాదు. తెలుగుదేశం హయాంలో గణేశ్ నగర్‌వద్ద ఇండోర్ స్టేడియం నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కడకట్లలో స్విమ్మింగ్ పూల్‌ను కూడా పూర్తి చేయలేకపోయారు. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు.

పెంటపాడు మండలంలో అధ్వాన రహదారులు, బోడపాడులో వెంకయ్య వయ్యేరు కాలువపై వంతెన నిర్మాణంపై పాలకులు కన్నెత్తి చూడలేదు. బోడపాడు వంతెన సమస్యతో విద్యార్థుల పాట్లు చెప్పనలవి కాదు. గ్రామంలో 7వ తరగతి వరకు మాత్రమే పాఠశాల ఉంది. హైస్కూలు విద్యకు రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సిందే. వారికోసం గ్రామస్తులు కాలువపై బల్లకట్టు ఏర్పాటు చేసి ఒక మనిషిని పెట్టారు. తర్వాత బల్లకట్టు నడిపే వ్యక్తి మానేయడంతో ఇరువైపులా తాడు కట్టుకుని గ్రామస్తులే బల్లకట్టుపై కాలువ దాటేవారు. ఇటీవల వర్షాలకు బల్లకట్టు కూడా కొట్టుకుపోయింది. దీనితో సుమారు 6 కిలో మీటర్ల అధ్వాన పుంత దారిలో విద్యార్థులు విన్యాసాలు చేయాల్సిందే.

అధ్వానంగా రహదారులు

మండలంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ప్రధాన రహదారులు సైతం గోతులతో ప్రమాదకరంగా ఉన్నాయి. రావిపాడు, కె.పెంటపాడు, తదితర గ్రామాలలో పుంత రహదారుల అభివృద్ధికి రూ.5 కోట్లతో ప్రతిపాదనలు చేశామంటున్నా కార్యాచరణ లేదు.

గ్రామాలలో మురుగు కంపు

డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానం కావడంతో గ్రామాలు కంపు కొడుతున్నాయి. ప్రత్తిపాడు ఎస్సీ కాలనీ కొత్తపేట, మీనవల్లూరు, ఉమామహేశ్వరం ఎస్సీ కాలనీల్లో మురుగుతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్తిపాడు కొత్తపేటలో మురుగు నిలిచిపోయి దోమల వ్యాప్తితో రోగాల బారిన పడుతున్నారు.



రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు కేటాయించిన చెరువు

సమ్మర్ స్టోరేజీ.. రెండుసార్లు శంకుస్థాపన

తాడేపల్లిగూడెం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు టీడీపీ ప్రభుత్వం రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు శ్రీకారం చుట్టింది. అంతలో ఎన్నికలు రావడంతో వైసీపీ పాలనలో మొదటికొచ్చింది. ఎమ్మెల్యే అయిన కొట్టు సత్యనారాయణ మరోసారి శంకుస్థాపన చేశారు. పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. కొత్త అంచనాలతో అమృత్ 2.0లో ప్రాజెక్ట్‌ను మంజూరు చేశారు. ఇటీవల రెండో సారి మళ్లీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు మంత్రి కొట్టు సత్యనారాయణ శంకుస్థాపన చేశారు.

నెరవేరని హామీలు..

- తాడేపల్లిగూడెం పట్టణంలో స్టేడియం నిర్మిస్తామని జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అమలు చేయలేదు.
- టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. పనులు పూర్తి చేయడకుండా కేవలం రంగులు వేసి ప్రజలను మోసం చేశారు.
- పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మాణంపై హామీ అమలుకు ఐదేళ్లు సరిపోలేదు.
- పట్టణంలో ప్రధాన సమస్యల మురుగు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ప్రతిపాదనలతో కొట్టుమిట్టాడుతోంది. భూగర్భ డ్రెయినేజీ నిర్మాణం పూర్తిచేస్తామన్న పాలకులు పట్టించుకోలేదు.
- కె.పెంటపాడు - పడమర విప్పర్రు రహదారి నిర్మాణానికి మంత్రి కొట్టు సత్యనారాయణ హామీ నిలుపుకోలేదు.
- ప్రత్తిపాడు కొత్తపేటలో డ్రెయినేజీ, రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి కొట్టు హామీ ఇచ్చారు. నేటికీ హామీ నెరవేరలేదు.
- వెంకయ్య వయ్యేరుపై బోడపాడు వద్ద వంతెన నిర్మాణం పట్టించుకోలేదు.

సైకిల్‌పై 12 కిలో మీటర్లు



వెంకయ్య వయ్యేరు కాలువపై వంతెన లేక ఇబ్బంది పడుతున్నాం. రావిపాడు పాఠశాలకు వెళ్ళేందుకు పుంత రహదారి చుట్టూ తిరిగి ప్రతీ రోజు 12 కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్లి వస్తున్నాం. వంతెన నిర్మాణం జరిగితే ఇబ్బంది ఉండదు. తొందరగా ఇంటికి చేరతాం.

ఎస్.వాసంతి, 9వ తరగతి విద్యార్థి, బోడపాడు

పుంతదారిలో భయం.. భయం..



ప్రతీ రోజు పుంత దారిలో వెళ్లి రావడం చాలా భయంగా ఉంది. దారి మధ్యలో పాములు వచేస్తున్నాయి. వెలుగు ఉండగా ఇంటికి చేరుకోవాలి. లేకపోతే దారి చాలా భయంగా ఉంటుంది. ఆలస్యం అవుతుందని పాఠశాలలో ప్రత్యేక తరగతులకు కూడా హాజరు కాలేకపోతున్నాం.

ఎం.నందిని, 9వ తరగతి విదార్థిని, బోడపాడు

సైకిల్‌కు మరమ్మతులు భారం



వంతెన నిర్మిస్తామని చెబుతున్నారు కానీ పట్టించుకోవడం లేదు. రోజూ సైకిల్‌పై పాఠశాలకు వెళుతున్నాం. పుంత దారిలో రాళ్లతో సైకిల్ పంక్చర్ అవుతుంది. టైర్ పంక్చర్‌కు రూ 40 ఖర్చు అవుతోంది. ఆలస్యమైతే ఇంటి వద్ద అమ్మ, నాన్న భయపడతారు. వంతెన నిర్మించండి.. ప్లీజ్

ఎం.సూర్య, విద్యార్థి, 9వ తరగతి



కాయ్ రాజా కాయ్

ఎన్నికల ఫలితాలపై పందేలకు సై

సార్వత్రిక ఎన్నికల్లో పందేలకు తెరతీశారు. పోలింగ్‌కు రెండు వారాలు గడువుండగానే అభ్యర్థుల విజయంపై కొందరు పందేలు కడుతున్నారు. మండల స్థాయిలో మెజారిటీల నుంచి రాష్ట్రస్థాయిలో ఏ పార్టీకి మెజారిటీ వస్తుందన్న విషయంపై పందాలకు కాయ్.. రాజా.. కాయ్ అంటున్నారు. ప్రధాన పార్టీల విజయావకాశాలపై పందేలు కట్టేందుకు ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు కాలు దువ్వుతున్నారు. కైకలూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి విజయంపై ఒకటికి రెండు రెట్లు పందేలకు రెడీ అంటున్నారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని కూడ కూటమి తరపున పందేలకు పెద్ద సంఖ్యలో సై అంటున్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపుపై కూడ పందాలు జరుగుతున్నాయి.

చింతలపూడి నియోజకవర్గంలో కూడా పందేల జోరు మొదలైంది. వైసీపీ మేనిఫెస్టో విడుదల చేయడంతో రెండు రోజులుగా ఆ పార్టీ జోరు తగ్గింది. ఎన్నికల్లో ఈ పందేలు కాస్త రకరకాలుగా కట్టినట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వం రాదని, శ్రీకాకుళం నుంచి కోస్తావరకు ఉన్న 101 నియోజకవర్గాల్లో 40 వైసీపీకి వస్తాయని, చింతలపూడి టీడీపీ అభ్యర్థి రోషన్‌కుమార్ గెలుపు ఖాయమని, ఏలూరు జిల్లాలో వైసీపీకి నాలుగు అసెంబ్లీ సీట్లు వస్తాయని, రాష్ట్రంలో వైసీపీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని, ఈ విధంగా రకరకాలుగా ఇప్పటివరకు కోట్ల రూపాయ పందేలు సాగినట్లు సమాచారం.

- ముదినేపల్లి / చింతలపూడి

ఓటర్లను ప్రలోభపెడితే.. శిక్ష తప్పదు!



ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు.. వారి అనుచరులు.. రాజకీయ నేతలు ఎవరైనా ఓటర్లను ఇబ్బంది పెట్టినా ప్రలోభాలకు గురి చేసినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియమావళిని కఠినతరం చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా ఒక పక్క ప్రచారం సాగిస్తూ మరో పక్క ప్రలోభాలకు ఎర వేయడానికి సమాయత్తం అయ్యారు. ఇలా చేయడం నేరం. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 భారత శిక్షాస్మృతి చట్టాలు క్రింద కేసులు నమోదు చేస్తారు. నేరం రుజువైతే జరిమానా తోపాటు శిక్ష తప్పదు. ప్రలోభాల కేసులు నమోదవుతాయో పరిశీలిద్దాం.

కానుకల పంపిణీ నేరం..

ఓటర్లకు ప్రలోభపెట్టే విధంగా కానుకలు పంపిణీ నేరం. అన్నదానం ఏర్పాటు చేయకూడదు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఐపీసీ 171ఇ చట్టం కింద శిక్షార్హులు. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు నగదు ఇస్తారు. అక్రమ చెల్లింపులు పలు రకాలుగా చేస్తారు. దీనిపై ఐపీసీ 171 హెచ్ కింద చర్యలు ఉంటాయి. అధికారులకు లంచం రూపంలో డబ్బులు ఇచ్చినా, ఓటర్లకు డబ్బు పంపిణీ చేసినా ఐపీసీ 171 బి సెక్షన్ కింద చర్యలు తీసుకుంటారు.

రెచ్చగొట్టినా.. కించపరిచినా..

కులం, మతం పేరుతో సామాజిక వర్గాలను రెచ్చగొట్టేలా వాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు. 1951 సెక్షన్121 క్రింద కేసు నమోదు చేస్తారు.

ప్రచార సమయం మీరితే..

అభ్యర్థులకు కేటాయించిన సమయాన్ని వినియోగించుకోవాలి. నిబంధన మీరి మైక్, డీజే వినియోగిస్తే ఐపీసీ 171 చట్టం కింద చర్యలు తీసుకుంటారు.

ఓటర్లను బెదిరిస్తే..

ఓటర్లను ఒత్తిడికి గురి చేయడం తీవ్ర నేరంగా పరిగణిస్తారు. ఇలా చేస్తే 175 ఐపీసీ చట్టం క్రింద కేసు నమెదు చేస్తారు.

మద్యం సరఫరా చేస్తే..

ఎన్నికలంటే డబ్బులు తరువాత గుర్తుకు వచ్చేది మద్యం.. రాజకీయ పక్షాలు మద్యం పంపిణీ చేస్తుంటాయి. నిబంధనలు ప్రకారం ఒక వ్యక్తి మూడు సీసాలు మద్యం తీసుకెళ్లడం నేరము. ఓటర్లుకు పంపిణీ చేసేందుకు భారీ మొత్తంలో మద్యం రవాణా చేస్తూ పట్టుబడుతుంటారు. సెక్షన్ 34 ఎ క్రింద కేసు నమోదు చేస్తారు. దీనికి ఆరు నెలల నుంచి ఏడాది వరకు శిక్ష, ఐదు వేల నుంచి 20 వేలు వరకు జరిమానా విధించే అవకాశం.

మరికొన్ని శిక్షలు ఇలా..

- సెక్షన్ 128 ఎన్నికల విధుల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విషయాలను రహస్యంగా ఉంచాలి. ఉల్లంఘిస్తే మూడు నెలలు శిక్ష. సెక్షన్ 129 విధుల్లో ఉన్న ఉద్యోగులు ఏ పార్టీ అభ్యర్థికి అయినా అనుకూలంగా ఉంటే నేరం.
- సెక్షన్ 130 పోలింగ్‌స్టేషన్‌కు వంద మీటర్ల దూరంలోపు ప్రచారం నిర్వహించడం, ఓటర్లను ఓటు అభ్యర్థించడం కూడా నేరమే.
- సెక్షన్ 131 పోలింగ్ స్టేషన్‌లో వ్యక్తులకు ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి ఆగ్రహం తెప్పించేలా లౌడ్‌స్పీకర్‌లు ద్వారా ప్రచారం చేయడం నిషేధం. అలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని అరెస్టు చేయాల్సిందే. నిందితులకు మూడు నెలలు జరిమానా లేదా శిక్ష విధించే అవకాశం ఉంది.
- సెక్షన్ 132 చట్ట విరుద్ధంగా వ్యవహరించడం అభ్యంతరకం. వివాదాస్పదంగా వ్యవహరించడం నేరం. ఈ నేరాలకు మూడు నెలలు జైలు శిక్ష.
- సెక్షన్ 133 పోలింగ్ రోజున ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడం నేరం. ఎవరైనా వాహనాలు అద్దెకు తీసుకుని తరలిస్తే వాహనం సీజ్ చేసి మూడు నెలల వరకు జైలు శిక్ష పడే వీలుంది
- సెక్షన్ 135 ఎ క్యాప్చరింగ్‌కు పాల్పడటం, పోలింగ్ కేంద్రాలను ఆక్రమించడం, ఓటర్లను కేంద్రాల్లోకి వెళ్లకుండా బెదిరించడం చేస్తే నిందుతులతో పాటు వారిని పోత్సహించిన వారికి ఐదేళ్ల జైలు శిక్ష తప్పనిసరి.
- సెక్షన్ 153 ఎ వివిధ వర్గాలు గ్రూపులు మధ్య శత్రుత్వం పెంచేలా వ్యవహరించిన శిక్ష తప్పదు.

- అత్తిలి

ఆనాటి ముచ్చట

డబ్బు.. మద్యం పంచేవారు కాదు



50 ఏళ్ల క్రితం ఎన్నికల్లో డబ్బు పంపకాలు లేవు. మద్యం పంపిణీ లేదు. సగటు పౌరుడిలో పార్టీపై అభిమానం, నాయకుడిపై నమ్మకం కొట్టొచ్చినట్లు కనిపించేది. ప్రజాస్వామ్యంపై అపార గౌరవం ఉండేది. నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే మంచి జరుగుతుందన్న విశ్వాసం కనిపించేది. పార్టీ పిలుపుకోసం అహర్నిశలు పాటుపడే మనస్తత్వం ఎక్కువ మందిలో ఉండేది. ఆ రోజుల్లో రవాణా సదుపాయాలు లేకపోయినా ప్రచారం చేసేవారు. గెలిస్తే సంతోషం, ఓడిపోతే మలిదశలో విజయం సాధించాలనే తాపత్రయం కనిపించేది. అటువంటి కార్యకర్తలు, వారి నమ్మకాన్ని చూరగొన్న నాయకులు ప్రస్తుతం కనుమరుగయ్యారు. నాడు కట్టుబాట్లు ఉండేవి. కార్యకర్తలు కూడా కష్టపడి పనిచేసేవారు. ప్రస్తుతం ఓటరు మనస్సులు సమూలంగా మారిపోయాయి. అంతా కిరాయి వ్యవహారంగా మారిపోయింది. పార్టీలు, జెండాలు, నాయకుల ప్రసంగాలు మారుతున్నాయి. ఎన్నికల బరిలో దిగేవారు కూడా గెలిచిన తరువాత ప్రజలను పట్టించుకోవడం లేదు. అదేమంటే ఊరకనే ఓటు వేశారా? డబ్బులు తీసుకున్నారు, ఓట్లు వేశారు అని అంటున్నారు. ఈ మార్పులు ప్రజల కోసమా లేక తమ స్వార్థరాజకీయం కోసమా? ప్రజలు నమ్మకంతో ఓట్లువేసి గెలిపిస్తే వారు మాత్రం వారి నమ్మకాన్ని ఒమ్ము చేస్తున్నారు. మంచి చేసే నాయకుడిని ప్రజలకోసం పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవాలి.

యిరకల సాంబశివరావు, సీనియర్ సిటిజన్, ఏలూరు

చాట్రాయి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు



మిర్యాల పూర్ణానంద్



చిన్నం రామకోటయ్య

గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో మారుమూల మండల కేంద్రం చాట్రాయి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలుపొంది చట్ట సభలో వాణి వినిపించారు. 1952 నుంచి 2009 వరకు చాట్రాయి మండలం తిరువూరు ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో ఉండేది. 1983లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా మిర్యాల పూర్ణానంద్ తిరువూరు అసెంబ్లీకి పోటీ చేసి గెలుపొందారు. ఉపాధ్యాయులు మిర్యాల ప్రేమానంద్ దంపతుల కుమారుడైన పూర్ణనంద్ డిగ్రీ వరకు చదివి రాజకీయాలలోకి వచ్చి మొదటి ప్రయత్నంలోనే విజేతగా నిలిచారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా పూర్ణానంద్ పనిచేశారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో చాట్రాయి మండలం నూజివీడు జనరల్ స్థానం పరిధిలోకి వచ్చిన తర్వాత జరిగిన ఎన్నికల్లో చిన్నం రామకోటయ్య టీడీపీ అభ్యర్థిగా నూజివీడు అసెంబ్లీకి పోటీచేసి గెలుపొందారు. సామాన్య వ్యాపార కుటుంబం చిన్నం సుబ్బారావు, లక్ష్మీసరోజిని దంపతుల పెద్ద కుమారుడైన రామకోటయ్య ఇంజినీరింగ్ చదివి, చాలా కాలం హైదరాబాద్ అర్బన్ డవలప్‌మెంట్ సంస్థ(హుడా)లో వివిద స్థాయిలో ఉద్యోగం చేశారు. తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రాజకీయాలలోకి వచ్చి మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించారు. పూర్ణానంద్, రామకోటయ్య చాట్రాయి గ్రామ, మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. - చాట్రాయి

గుర్తులు ఎలా వచ్చాయంటే..



ఎన్నికల్లో అభ్యర్థులకు గుర్తులు ఎందుకిస్తారో తెలుసా..? 1952లో తొలి ఎన్నికల నాటికి అక్షరాస్యత 16 శాతం మాత్రమే. ఓటర్లు బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లు గుర్తించడం కష్టమైంది. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఓటర్లు సులభంగా గుర్తించేందుకు వీలుగా బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లతోపాటు ఎన్నికల గుర్తులను ముద్రించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ప్రముఖ చిత్రకారుడు ఎంఎస్.సేఠీతో పెన్సిల్ చిత్రాలను గీయించి బ్యాలెట్ పేపర్‌లో ఉపయోగించారు. అలా గుర్తులు రూపొందాయి. ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలకు వారు ఎంచుకున్న గుర్తులను కేటాయించింది. కొన్ని పార్టీలకు శాశ్వత గుర్తులు వచ్చాయి. రిజిష్టర్ పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు ఫ్రీ సింబల్స్ కేటాయిస్తున్నారు. - ముదినేపల్లి

2 గంటల ప్రచారం.. రూ.200




ఎన్నికల ప్రచారం కొందరికి చిన్నపాటి ఉపాధిని ఇస్తోంది. 2 గంటల ప్రచారానికి వెళితే రూ.200 ఇస్తారని ప్రధాన పార్టీల అనుచరులు ఖాళీగా ఉన్న జనాలను తీసుకువెళుతున్నారు. వేసవికాలం కాబట్టి సాయంత్రం 2 గంటలు వచ్చి నాతో తిరగండి.. మీరు చేయాల్సింది ఏం లేదు. ఓట్లు అభ్యర్థించడానికి వెళుతున్న అభ్యర్థి కూడా ఉండడమే అని ఖాళీగా ఉన్న జనానికి చెప్పి తీసుకెళుతున్నారు. తనకు అంగబలం ఉన్నట్లు చూపించుకునేందుకే అభ్యర్థులు వారిని తీసుకు వెళుతున్నారు. ఏదో రెండు గంటలు అలా గడిచిపోతుంది. పోటీలో ఉన్న అభ్యర్థి నా వెనుక ఇంతమంది ఉన్నారని చెప్పుకునేందుకు పాకులాడుతున్నారు. ఏదైతేనే అలా 2 గంటలు వెళితే రూ.200 వస్తాయి కదా అని ఇంట్లో భార్య, భర్త, పిల్లలు సైతం ప్రచారానికి వెళ్లడం, ఆ పూటకు నేతలకు జై కొట్టడం, రూ.200 తెచ్చుకోవడం. తాత్కాలిక ఉపాధి.

గ్రామంలో రబీ సీజన్ పూర్తికావడంతో వ్యవసాయ పనులు లేక ఎండలో ఉపాధి పనులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇదొక అవకాశం. దీంతో రోజూ ఎవరు పిలుస్తారా? అని ఎదురు చూడడం జరుగుతుంది. ఒకరోజుకు ప్రచారం వస్తే ఆ పూట ఆనందంగా గడిపే పరిస్థితి ప్రస్తుతం ఉంది. ఈ ప్రచారం కడుపు నింపడంతో సంతోషపడుతూ సాయంత్రం వేళ నేతలకు జై కొడుతున్నారు.

- ఏలూరు రూరల్

బంధుమిత్రుల ప్రచారం




సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు సైతం ప్రచారం చేస్తున్నారు. భర్త కోసం భార్య ప్రచారం చేయడం సాధారణంగా కనిపిస్తుంది. ఈ ఎన్నికల్లో ఎక్కడెక్కడో ఉన్న బంధువులు కూడ ప్రచారానికి దిగేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల తరపున వారి భార్యలు, కుమారులు, కోడళ్లు, సమీప చుట్టరికం ఉన్న వాళ్లు ప్రచారంలో నడుం బిగించారు. భార్య ఒక బృందం, కోడలు మరొక బృందం, కుమారులు ఇంకో బృందంగా ఏర్పడి స్థానిక నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఐదేళ్లకోసారి ఆయన్ని గట్టెక్కించేందుకు.. పతి గెలుపే సతి ధర్మంగా శ్రమిస్తున్న ఆ ధర్మపత్నికి కూడ ఎన్నికలు సవాల్‌గా మారాయి.

- ముదినేపల్లి

జన కేతనం
ఆంధ్రజ్యోతి
7
ఉమ్మడి పశ్చిమ గోదావరి
మంగళవారం 30 ఏప్రిల్ 2024

స్లిప్ కావాలా నాయనా...



ఎన్నికల స్లిప్‌ల కోసం ఎన్నికల కమిషన్ సులభ పద్ధతిని ప్రవేశపెట్టింది. మీ దగ్గర ఫోన్ ఉంటే చాలు.. కేవలం 15 సెకన్లలో మీకు ఎలక్షన్ బూత్ స్లిప్ ప్రత్యక్షమవుతుంది. స్లిప్ కవాలంటే ఈసీఐ అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి మీ ఓటరు ఐడీ నంబరు టైప్ చేసి 1950కు ఎస్ఎమ్ఎస్ చేయాలి. మీ ఫోన్‌కు మీ ఎలక్షన్ బూత్ స్లిప్ వస్తుంది.
-ద్వారకా తిరుమల

బరిలో నిలిచింది వీరే..



నామినేషన్ ఉపసంహరణ గట్టం సోమవారంతో ముగిసింది. వచ్చే నెల 13న జరిగే పోలింగ్‌లో పార్టీల పరంగా, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచే వారెవరో లెక్క తేలింది. బరిలో ఉన్న అభ్యర్థులకు కొన్ని ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. చాలాచోట్ల పూర్తి వివరాలు అందించలేదు. అందుబాటులో వున్న వివరాల మేరకు..

ఏలూరు (పార్లమెంట్) : 13 మంది

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కారుమూరి సునీల్ కుమార్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2.కావూరి లావణ్య	కాంగ్రెస్	హస్తం
3.నిట్టా అఖిల్ ధరణీపాల్	బీఎస్పీ	ఏనుగు
4.పుట్టా మహేష్‌కుమార్	టీడీపీ	సైకిల్
5.అజయ్‌బాబు బోడా	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	-----
6.గొడుగుపాటి వీరరాఘవులు	పిరమిడ్ పార్టీ	-----
7.బైరబోయిన మాల్యాద్రి	భారత చైతన్య యువజన పార్టీ	
8.మెండెం సంతోష్‌కుమార్	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	
9.రాజేశ్వరరావు కొంద్రు	భారతీయ జవాన్ కిసాన్ పార్టీ	
10.రుద్రపాక రత్నరావు	ఆంధ్రరాష్ట్ర ప్రజాసమితి	
11.అగస్టీన్ కొమ్మిన	స్వతంత్ర	
12.జీవదేవదయాకర్ కండవల్లి	స్వతంత్ర	
13.బొకినాల కోటేశ్వరరావు	స్వతంత్ర	

ఏలూరు : 14

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.ఆళ్ళనాని(కృష్ణ శ్రీనివాస్)	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2.రతన్‌కాంత్ అందుగుల	బీఎస్పీ	ఏనుగు
3.రాధాకృష్ణయ్య బడేటి	టీడీపీ	సైకిల్
4.అల్లూరి సత్యనారాయణరాజు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	
5.జోషిల ములగాల	జైభారత్ నేషనల్ పార్టీ	
6.బండి వెంకటేశ్వరరావు	సీపీఐ	
7.మత్తే బాబి	రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా	
8.షేక్ హుస్సేన్	రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా	
9.జిల్లెలమూడి మహేశ్వరరావు	స్వతంత్ర	
10.తులసీరాం పోలిశెట్టి	స్వతంత్ర	
11.నల్లమెల్లి ప్రసన్నకుమార్	స్వతంత్ర	
12.పిట్టా ధనుంజయకుమార్	స్వతంత్ర	
13.మచ్చా పెదముసలనాయుడు	స్వతంత్ర	
14.రాజనాల శ్రీనివాసరావు	స్వతంత్ర	

ఉంగుటూరు : 12

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.పాతపాటి హరి కుమారరాజు	కాంగ్రెస్	హస్తం
2.పుప్పాల శ్రీనివాసరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బుంగా ఏసు	బీఎస్పీ	ఏనుగు
4.పత్సమట్ల ధర్మరాజు	జనసేన	గాజుగ్లాసు
5.పెద్దపూడి ధర్మరాజు	జాతీయ జనసేన పార్టీ	--
6.పెరుమాళ్ల మురళీకృష్ణ	పిరమిడ్ పార్టీ	--
7.పొట్ల ధర్మరాజు	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	
8.నల్లమిల్లి శంకరరావు	స్వతంత్ర	
9.నేకూరి ఆశీర్వాదం	స్వతంత్ర	కరంట్ స్తంభం
10.పుట్టా కుమార్	స్వతంత్ర	చెరకు రైతు
11.పుప్పాల శ్రీనివాసరావు	స్వతంత్ర	రబ్బరు స్టాంపు
12.బాతు నాగేశ్వరరావు	స్వతంత్ర	కత్తెర

దెందులూరు : 15

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కొఠారు అబ్బయ్యచౌదరి	వైసీపీ	ఫ్యాను
2.ఆలపాటి నరసింహమూర్తి	కాంగ్రెస్	హస్తం
3.చింతమనేని ప్రభాకర్	టీడీపీ	సైకిల్
4.నేతల రమేష్‌బాబు	బీఎస్పీ	ఏనుగు
5.చిలుకూరి ప్రభాకరరావు	జాతీయ జనసేన పార్టీ	పెన్ స్టాండ్
6.ఆముదాలపల్లి ప్రసాద్	పిరమిడ్ పార్టీ	పిల్లనగ్రోవి
7.ఎ.అశోక్‌చౌదరి	స్వతంత్ర	ఏడు రేకల కలం పాళి
8.అలగా రవికుమార్	స్వతంత్ర	ఈల
9.కొనకళ్ళ శ్రీనివాసరావు	స్వతంత్ర	యాపిల్
10.చెరుకూరి శ్రీరామమూర్తి	స్వతంత్ర	బకెట్
11.శివరామ వరప్రసాద్ పెరిశెట్టి	స్వతంత్ర	ఐస్‌క్రీమ్
12.నూతి నాగరాజు	స్వతంత్ర	కొబ్బరిచెట్టు
13.నూతి రవీంద్ర	స్వతంత్ర	విద్యుత్ స్థంభం
14.పచ్చిగొళ్ళ జాన్ ధర్మరాజు	స్వతంత్ర	క్రికెట్ బ్యాట్
15.పల్లి రమేష్	స్వతంత్ర	గ్లాస్

చింతలపూడి : 8

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.సొంగా రోషన్‌కుమార్	టీడీపీ	సైకిల్
2.కంభం విజయ్‌రాజు	వైసీపీ	ఫ్యాన్
3. ఉన్నమట్ల రాకాడా ఎలీజా	కాంగ్రెస్	హస్తం
4. లక్కపాం వెంకట చైతన్య	బీఎస్పీ	ఏనుగు
5. మొవ్వల ఎస్తేరు రాణి	స్వతంత్ర	గ్లాసు
6. కలపాల ప్రసాద్	స్వతంత్ర	గ్యాస్టౌవ్
7. తొర్లపాటి శ్రీనివాసరావు	స్వతంత్ర	టీవీ రిమోట్
8. పచ్చిగుళ్ళ జాన్‌ధర్మరాజు	స్వతంత్ర	బ్యాట్

పోలవరం : 12

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. చిర్రి బాలరాజు	జనసేన	గాజు గ్లాసు
2. తెల్లం రాజ్యలక్ష్మీ	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.దువ్వెల సృజన	కాంగ్రెస్	హస్తం
4. మడకం వెంకటేశ్వరావు	గోండ్వాన దండకారణ్య పార్టీ	
5.సరియం రామ్మోహన్	సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ	
6. మొడియం శ్రీనివాసరావు	భారత ఆదివాసీ పార్టీ	
7.మడకం వెంకటేశ్వరావు	బహుజన సమాజ పార్టీ	
8.మంగమ్మ	యువతరం పార్టీ	
9.సరియం సూరమ్మ	స్వతంత్ర	
10.బాడిస బుజ్జిదొర	స్వతంత్ర	
11. కాక కృష్ణ	స్వతంత్ర	
12. మొడియం సూర్యచంద్రరావు	స్వతంత్ర	

నూజివీడు : 10

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కొలుసు పార్థసారధి	టీడీపీ	సైకిల్
2. సి.వెంకటేష్	బీఎస్పీ	ఏనుగు
3. మరీదు కృష్ణ	కాంగ్రెస్	హస్తం
4.మేకా వెంకటప్రతాప్ అప్పారావు	వైసీపీ	ఫ్యాన్
5. పాము రవీంద్ర	ఆర్‌పీఐ	కరెంటుస్తంభం
6. ఎస్.ఎస్.పి చంద్రరావు	స్వతంత్ర	పెన్‌స్టాండ్
7. ఆముదాల ఇస్సాకు	స్వతంత్ర	టార్చ్‌లైట్
8. కొలుసు కమలలక్ష్మి	స్వతంత్ర	హ్యాంగర్
9. బోట్ల శివసత్యనారాయణ	స్వతంత్ర	ల్యాప్‌టాప్
10. మందలపు శ్రీనివాసరావు	స్వతంత్ర	ఓడ

కైకలూరు : 15

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కామినేని శ్రీనివాస్	బీజేపీ	కమలం
2.దూలం నాగేశ్వరరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.నాగేశ్వరరావ మన్నేపల్లి	బీఎస్పీ	ఏనుగు
4.బొడ్డు నోబుల్	కాంగ్రెస్	హస్తం
5.కమతం నిరీక్షణరావు	భారత చైతన్య యోజన పార్టీ	గన్‌కిసాన్
6.గొంతుపులుగు సతీష్‌కుమార్	జైభీమ్ రావ్	కోటు
7.లావేటి వీరశివాజీ	ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్	సింహం
8.అనుమోలు సోమేశ్వరరావు	స్వతంత్ర	డైమెండ్
9.కొప్పుల విజయబాబు	స్వతంత్ర	హెల్మెట్
10.కోటి శ్రీనివాసరావు	స్వతంత్ర	రింగ్
11.గణేష్ బాలి	స్వతంత్ర	బ్యాట్
12.గునుకుల నారాయణ	స్వతంత్ర	యాపిల్
13.చెన్నంశెట్టి సోమసుందర్	స్వతంత్ర	బకెట్
14.బొడ్డు కిరణ్‌కుమార్	స్వతంత్ర	బ్లాక్‌బోర్డు
15.మాదాసు సత్యనారాయణ	స్వతంత్ర	గ్లాస్

నరసాపురం (పార్లమెంట్): 21 మంది

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.గూడూరి ఉమా బాల	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2.భూపతిరాజు శ్రీనివాస వర్మ	బీజేపీ	కమలం
3.బ్రహ్మానంద రావునాయుడు	కాంగ్రెస్	హస్తం
4.సిర్రా రాజు	బీఎస్పీ	ఏనుగు
5.ఓలేటి నాగేంద్ర కృష్ణ	జై భీమ్‌రావ్ భారత్ పార్టీ	–
6.పూర్ణిమ గంజి	రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా	
7.లీలా రామనరేంద్ర మన్నె	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	
8.అడబాల శివ	స్వతంత్ర	
9.అద్దేపల్లి వెంకట సుబ్బారావు	స్వతంత్ర	
10.ఆదినారాయణ దుప్పనపూడి	స్వతంత్ర	
11.ఆనంద్ చందులాల్ జాస్తి	స్వతంత్ర	
12.ఉందుర్తి ప్రసన్న కుమార్	స్వతంత్ర	
13. కేత శ్రీను	స్వతంత్ర	
14.గేదెల లక్ష్మణరావు	స్వతంత్ర	
15.గొట్టుముక్కల శివాజీ	స్వతంత్ర	
16.నల్లి రాజేష్	స్వతంత్ర	
17.బలగం నాయకర్	స్వతంత్ర	
18.మేడపాటి వరహాల రెడ్డి	స్వతంత్ర	
19.రామ దుర్గాప్రసాద్ తోలేటి	స్వతంత్ర	
20.రుక్మిణి	స్వతంత్ర	
21.శేఖర్‌బాబు అద్దంకి	స్వతంత్ర	

భీమవరం : 15

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.అంకెన సీతారామ్	కాంగ్రెస్	హస్తం
2.గ్రంధి శ్రీనివాస్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బుగ్గే రేచర్ల	బీఎస్పీ	ఏనుగు
4.అల్లూరి శ్రీనివాసరాజు	పిరమిడ్ పార్టీ	ఫ్లూట్
5.కడియం రామాంజనేయులు	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
6.దండు శ్రీనివాసరాజు	ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
7.వడ్డి కాసులు	భారత చైతన్య యువజన పార్టీ	గన్నా కిసాన్
8.రామాంజనేయులు	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	బక్కెట్
9.బస్వానీపవన్ కుమార్	జైభీమ్‌రావ్ భారత్ పార్టీ	కోటు
10.పులపర్తి రామాంజనేయులు	జనసేన	గాజుగ్లాసు
11.ఏడుకొండలు	స్వతంత్ర	గరాటు
12.గుగ్గిలపు రామకృష్ణ	స్వతంత్ర	విజిల్
13.చమకూరి కుసుమ కుమారి	స్వతంత్ర	బ్యాట్
14.మండవ నాగేశ్వరరావు	స్వతంత్ర	డీజిల్ పంపు
15.మెహర్ మనోహర్	స్వతంత్ర	ఎయిర్ కండీషనర్

ఆచంట : 9

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. ఆలూరి చిన్నారావు	బీఎస్పీ	ఏనుగు
2. చెరుకువాడ శ్రీరంగనాథరాజు	వైసీపీ	ఫ్యాన్
3. నెక్కంటి సత్యనారాయణ	కాంగ్రెస్	హస్తం
4. పితాని సత్యనారాయణ	టీడీపీ	సైకిల్
5. కాకి శ్యాం కుమార్	జేబీబీపీ	కోటు
6. వెలగల శ్రీనివాసరెడ్డి	జేబీఎన్‌పీ	బ్యాటరీ టార్చి
7. రామోజు పూర్ణ చంద్రశేఖర్	స్వతంత్ర	బ్యాట్స్‌మెన్
8 సికిలే రత్నంరాజు	స్వతంత్ర	ఏడు రేకల కలం పాళి
9అల్లాడి సూర్యభాస్కరరావు	జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ	సిలిండర్

తణుకు : 13

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కారుమూరి నాగేశ్వరరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2.ఆరిమిల్లి రాధాకృష్ణ	టీడీపీ	సైకిల్
3.మురళీకృష్ణ సజ్జా	ఇండిపెండెంట్	డిష్ యాంటీనా
4.కుమారి పుప్పాల	ఇండిపెండెంట్	క్యాలిక్యులేటర్
5.కడలి రామారావు	కాంగ్రెసు	హస్తం
6.ఆకుమర్తి ధనుంజయ	బీఎస్పీ	ఏనుగు
7.మామిడిశెట్టి మోహన్	స్వతంత్ర	స్టూల్
8.కోడూరి మోహర్ చైతన్య	స్వతంత్ర	కరెంట్ స్తంభం
9.రాపేటి రమణబాబు	స్వతంత్ర	బకెట్
10.సాకా సురేష్	జైభీమ్‌రావ్ పార్టీ	కోటు
11.కరుటూరి సుబ్బారావు	స్వతంత్ర	గాజు గ్లాసు
12.చిట్టూరి సత్యనారాయణ	స్వతంత్ర	వాల్‌హంక్
13.రామచంద్రరావు కుసంపూడి	స్వతంత్ర	చెత్తబుట్ట

ఉండి : 13

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కనుమూరు రఘురామకృష్ణరాజు	టీడీపీ	సైకిల్
2.పెన్మెత్స లక్ష్మీనరసింహరాజు	వైసీపీ	ఫ్యాను
3.మల్లిపూడి షర్మిల	బీఎస్పీ	ఏనుగు
4.వేగేశ్న గోపాలకృష్ణంరాజు	కాంగ్రెస్	హస్తం
5.అల్లూరి సతీష్‌చంద్రకుమార్	పిరమిడ్ పార్టీ	ఫ్లూట్
6. కడియం సూరిబాబు	నేషనలిస్ట్ జనశక్తి	డ్రిల్‌మిషన్
7.ముదుండి రవివర్మ	అఖిల భారతీయ జనసంఘ్	సితార
8. పెన్మెత్స శివరామరాజు	నీతి నిజాయతీ పార్టీ	కొబ్బరితోట
9.వేటుకూరి వెంకట శివరామరాజు	ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
10.కూనపరాజు వెంకటకృష్ణంరాజు	స్వతంత్ర	బ్యాట్
11. దిడ్ల ప్రేమ్‌కుమార్	స్వతంత్ర	ఉంగరం
12. గాజుల శివ	స్వతంత్ర	విజిల్
13. దండు సతీష్‌రాజు	స్వతంత్ర	సీసీటీవీ కెమెరా

నరసాపురం : 11

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కానూరి యుబికె ప్రసాద్	కాంగ్రెస్	హస్తం
2.బందెల రాజేంద్ర ప్రసాద్	బీఎస్పీ	ఏనుగు
3.ముదునూరి ప్రసాదరాజు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4.ఆకుల వెంకటస్వామి	భారత్ చైతన్య యువజన పార్టీ	చెరుకు రైతు
5.కొల్లి నాయకర్	నవరంగ్ కాంగ్రెస్	బకెట్
6.పాలెపు నాయకర్	జాతీయ జనసేన పార్టీ	పెన్‌స్టాండ్
7.పోతురాజు యాకోబు	జైభీమ్‌రావు భారత్ పార్టీ	కోటు
8.బుర్రా రామకృష్ణ	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	ఫ్లూట్
9.బొమ్మిడి నాయకర్	జనసేన	గాజుగ్లాస్
10.కంచర్ల వెంకట రమేష్	స్వతంత్ర	బ్యాట్
11.గాది రవి	స్వతంత్ర	కరెంట్ స్థంభం

పాలకొల్లు : 15

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కొలుకులూరి అర్జునరావు	కాంగ్రెస్	హస్తం
2.ఏలియా కొల్లాబత్తుల	బీఎస్పీ	ఏనుగు
3.గుడాల శ్రీహరి గోపాలరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4.డాక్టర్ నిమ్మల రామానాయుడు	టీడీపీ	సైకిల్
5.పోలిశెట్టి శివకృష్ణ	పిరమిడ్ పార్టీ	ఫ్లూట్
6.బెజవాడ తులసీరావు	జైభారత్ నేషనల్ పార్టీ	టార్చిలైట్
7.అనంత నాగభూషణం	స్వతంత్ర	ఉంగరం
8.కొటికలపూడి ప్రదీప్	స్వతంత్ర	క్యాన్
9.జల్లా వాసు	స్వతంత్ర	లోలకం
10.తానేటి చిన్నఅబ్బులు	స్వతంత్ర	గన్నా కిసాన్
11.తెన్నేటి ప్రసాద్	స్వతంత్ర	పెనం
12.నల్లి రాజేష్	స్వతంత్ర	బక్కెట్
13.పాలపర్తి జాన్‌సన్	స్వతంత్ర	గ్లాసు టంబ్లర్
14.వసంతాల డివి సురేష్	స్వతంత్ర	పెన్‌స్టాండ్
15.సలాది శ్రీరామమూర్తి	స్వతంత్ర	వజ్రం

తాడేపల్లిగూడెం : 13

1. కొట్టు సత్యనారాయణ వైసీపీ ఫ్యాన్
2.మార్నిడి శేఖర్ కాంగ్రెస్ హస్తం
3.పీఎస్ఆర్ కృష్ణ జైభారత్ నేషనల్ పార్టీ
4. బూసనబోయిన ఆంజనేయులు జాతీయ జనసేన పార్టీ
5 బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన పార్టీ గాజుగ్లాసు
6. బొలిశెట్టి శ్రీనివాసరావు నవరంగ కాంగ్రెస్ పార్టీ
7. మరపట్ల రాజు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
8. మేకా వెంకటేశ్వరరావు పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
9. ఉంగరాల పద్మ స్వతంత్ర
10. నడపన అచ్చుత కుమార్ స్వతంత్ర
11. బొలిశెట్టి రాజేష్ స్వతంత్ర
12. లంకా ప్రసాద్ స్వతంత్ర
13. సిరివరపు సింహాచలం స్వతంత్ర

గోపాలపురం : 10

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. తానేటి వనిత	వైసీపీ	ఫ్యాన్
2. సిర్రా భరత్	బీఎస్పీ	ఏనుగు
3. మద్దిపాటి వెంకట్రాజు	టీడీపీ	సైకిల్
4. శోడదాసి మార్టిన్‌లూథర్	కాంగ్రెస్	హస్తం
5. పెనుమాక వెంకటరత్నం	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
6. బాతుల వేణు	ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్	సింహం
7. ముళగాల శ్రీనివాసరావు	జై భారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
8. దొడ్డిగర్ల నాగార్జున	స్వతంత్ర	టీవీ రిమోట్
9.ముక్కవల్లి వెంకటరమణ	స్వతంత్ర	రంపం
10. రాపాక హరీష్	స్వతంత్ర	గౌను

నిడదవోలు :12

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. గుమ్మాపు చిత్రసేను	బీఎస్పీ	ఏనుగు
2. పెద్దిరెడ్డి సుబ్బారావు	కాంగ్రెస్	హస్తం
3. జి.శ్రీనివాసనాయుడు	వైసీపీ	ఫ్యాన్
4.కస్తూరి సత్యప్రసాద్	అలిండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
5. కొట్టియడ దుర్గ	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
6. కంచర్ల దుర్గేష్	నవరంగ్ కాంగ్రెస్	బక్కెట్
7. కందుల దుర్గేష్	జనసేన	గాజుగ్లాసు
8.పులమల వీరభద్రం	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీటార్చి
9.ముక్కామలవరప్రసాద్	పిరమిడ్ పార్టీ	టెలివిజన్
10. అరిగెల సత్యవరప్రసాద్	స్వతంత్ర	పండ్లబుట్ట
11. వెంకటేశ్వరనాయుడు	స్వతంత్ర	కరెంటు స్తంభం
12. శ్రీనివాసనాయుడు గిద్దా	స్వతంత్ర	హాకీ&బాల్

కొవ్వూరు : 11

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. అరిగెల అరుణకుమారి	కాంగ్రెస్	హస్తం
2. తలారి వెంకట్రావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3. ముప్పిడి వెంకటేశ్వరరావు	టీడీపీ	సైకిల్
4. బొంతా శ్యాం రవిప్రకాష్	లిబరేషన్ కాంగ్రెస్	బావి
5. ముప్పిడి శేఖర్‌బాబు	నవరంగ కాంగ్రెస్	బక్కెట్
6. శేఖర్‌బాబు కొయ్యా	రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యులర్)	గ్లాస్ టంబ్లర్
7.ఊబా శ్రీకాంత్	స్వతంత్ర	కరెంటు స్తంభం
8. ఆరుగొలను కమల	స్వతంత్ర	ప్రెజర్‌కుక్కర్
9.కొక్కిరిపాటి చినబాబు	స్వతంత్ర	గ్యాస్ సిలిండర్
10.సుజయ్ ప్రవీణ్‌కుమార్	స్వతంత్ర	బ్యాట్
11.బొంతా కిషోర్	స్వతంత్ర	విజిల్

కేరింత..!

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తాడేపల్లిగూడెం, గణపవరంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సభల్లో యువతీ యువకులు, అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.





గణపవరంలో యువకుల ఉత్సాహం



చిన్నారి సందడి





ఎర్ర జెండాలు ఎగుర వేస్తున్న యువతులు.. సెల్ఫీ తీసుకుంటున్న విద్యార్థిని

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.1

పాఠకుని పూర్తి పేరు : ....
డోరు నెంబరు : .... వీధి పేరు : ....
గ్రామం/పట్టణం : .... మండలం : ....
జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. ఆచంట				
2. పాలకొల్లు				
3. నరసాపురం				
4. భీమవరం				
5. ఉండి				
6. తణుకు				
7. తాడేపల్లిగూడెం				
8. ఉంగుటూరు				
9. దెందులూరు				
10. ఏలూరు				
11. పోలవరం				
12. చింతలపూడి				
13. గోపాలపురం				
14. కొవ్వూరు				
15. నిడదవోలు				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : రాచర్ల రోడ్, అలంపురం, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా - 534 166.



ఏలూరు 50వ డివిజన్‌లో టీడీపీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు

కూటమితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్

» ఏలూరు కూటమి అభ్యర్థి బడేటి చంటి

ఏలూరు టూటౌన్, ఏప్రిల్ 29: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏలూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. సోమవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా 50, 10, 9వ డివిజన్లలో ఆయన పర్యటించారు. సైకిల్‌తోనే సంతోషం, స్వరాజ్యం సిద్ధిస్తుందన్నారు. కీలకమైన ఈ ఎన్నికల్లో కూటమికి సంపూర్ణమద్దతు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. దోపిడీదారుల ప్రభుత్వానికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పేందుకు సన్నద్ధమయ్యారన్నారు. ప్రజాస్పందన చూస్తుంటే కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. ఏలూరు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను కూటమి అభ్యర్థులు గెలుచుకోవడం ఖాయమైపోయిందన్నారు. మెజారిటీలు ఎంత అనే దానిపైనే చర్చలు సాగుతున్నాయన్నారు. 50వ డివిజన్ నుంచి ఇసుకపల్లి తాతారావు ఆధ్వర్యంలో 300మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలు, నాయకులకు టీడీపీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. ఎంఆర్‌డీ బలరామ్, మారం హనుమంతరావు, పెద్దిబోయిన శివప్రసాద్, కొల్లేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు

ద్వారకాతిరుమల, ఏప్రిల్ 29: అక్రమ మట్టి తవ్వకాలు మండలంలో యథేచ్ఛగా జరుగుతున్నాయి. చెరువులు, కాలువ గట్లను అడ్డూ అదుపూ లేకుండా వైసీపీ నాయకులు నేతలు తవ్వుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. అయినా అధికారులు తమకేమీ పట్టనట్లు మౌనం వహిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఎవరికీ పట్టడం లేదు. మండలంలోని నారాయణపురం పంచాయతీలోని వాకులం చెరువులో కొందరు వైసీపీ నాయకులు రాత్రి, పగలు తేడా లేకుండా మట్టిని తవ్వుకుపోతున్నారు. మట్టి తరలించే దూరాన్ని బట్టి ఒక్కో టిప్పర్ రూ.10 వేలు వరకూ విక్రయిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు దగ్గరుండి మరీ ఈ అక్రమ తవ్వకాలను జరుపుతున్నారని చెబుతున్నారు. దీనిపై తహసీల్దారు రవికాంత్‌ను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు.



నారాయణపురం వాకులం చెరువులో మట్టి తవ్వకాలు

టీడీపీ ప్రచార వాహనంపై దాడి

లింగపాలెం, ఏప్రిల్ 29 : లింగపాలెం మండలంలో టీడీపీ ప్రచార వాహనంపై మద్యం మత్తులో ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. మండలంలోని బోగోలు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతలపూడి కూటమి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ ప్రచారం నిర్వహిస్తున్న ప్రచార వాహనంపై గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దాడి చేసి కూటమి అభ్యర్థి రోషన్ కుమార్ ఫెక్సీ ఫొటోలు చింపి వేసినట్టు తెలిపారు. ప్రచారం చేస్తున్న ఆటోలో ఉన్న డ్రైవర్‌పై దాడి చేసినట్టు టీడీపీ, జనసేన నాయకులు తెలిపారు. జనసేన, టీడీపీ కార్యకర్తలు దాడిని అడ్డుకోవడంతో వారిపై కూడా దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించినట్టు వారు తెలిపారు.

ధర్మాజీగూడెంలో 35 మంది వలంటీర్ల రాజీనామా

లింగపాలెం, ఏప్రిల్ 29: ధర్మాజీగూడెం గ్రామంలో వలంటీర్లు రాజీనామా చేశారని ఎంపీడీవో ఈ.రాంబాబు తెలిపారు. ధర్మాజీగూడెం సచివాలయం-1 నుంచి 19 మంది వలంటీర్లు సచివాలయం-2 నుంచి 16మంది వలంటీర్లు రాజీనామా చేసి, రాజీనామా లేఖలను పంచాయతీ కార్యదర్శులకు అందజేసినట్టు తెలిపారు. వారి రాజీనామాలను ఆమోదించామని ఎంపీడీవో తెలిపారు.

కిలారుకు పలువురి పరామర్శ

కామవరపుకోట, ఏప్రిల్ 29 : తీవ్ర అనారోగ్యానికి గురై మూడు నెలలపాటు హైదరాబాద్‌లో చికిత్స చేయించుకుని ఆరోగ్యంతో నివాసానికి చేరుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు కిలారు సత్యనారాయణను మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ గంటా సుధీర్‌బాబు, పంచాయతీ మాజీ వైస్ సర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ, రేగుండ సురేష్, ఏలూరి హరి, నరేంద్రరెడ్డి, బొబ్బిలి డాన్ దివాకర్, పి.సుధీర్, జి.కిషోర్ తదితరులు కిలారు సత్యనారాయణను పరామర్శించారు.

దళితులంతా ఏకమై వైసీపీని ఇంటికి పంపిస్తాం

దెందులూరు, ఏప్రిల్ 29 : దళితుడిని హత్య చేసి డోర్ డెలివరి చేసిన వారికి అసెంబ్లీ టికెట్లు కేటాయించిన వైసీపీకి మద్దతు ఇవ్వలేమని, దళితులంతా ఏకమై వైసీపీని ఇంటికి పంపుతామని వైసీపీ మాజీ దళిత సంఘం నేత, సచివాలయ, రైతు భరోసా భవన నిర్మాణ కాంట్రాక్టర్, దళిత సంఘం జిల్లా నేత దాసే శ్రీను. రాష్ట్ర నేత మెడిద రిత్వి అన్నారు. సోమవారం దెందులూరు టీడీపీ కార్యాలయం వద్ద దళిత సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల్లో సోషల్ మీడియాలో దళితులకు చింతమనేని వ్యతిరేకమని ప్రచారం చేయడంలో మేమందరం నమ్మి వైసీపీకి మద్దతు పలికి చింతమనేనిని ఓడించామని, ఇప్పుడు నిజం తెలుసుకున్న తర్వాత దళితులను కొట్టిన వైసీపీని నమ్మలేమని.. చింతమనేనిపై అసత్యప్రచారాలు మానుకోవాలన్నారు. టీడీపీకే మద్దతంటూ వైసీపీ మాజీ విద్యార్థి విభాగం దెందులూరు మండల అధ్యక్షుడు వరుకూటి సుందరం, మోదూరి వెంకటేశ్వరావు, దళిత సంఘం నేతలు నినాదాలు చేశారు

ఘనంగా ఏసు తిరు హృదయ మహోత్సవాలు

పెదపాడు, ఏప్రిల్ 29 : పెదపాడులోని ఆర్‌సీఎం దేవాలయం ఆధ్వర్యంలో ఈనెల 29, 30, మే 1వ తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే యేసు తిరు హృదయ మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆర్‌సీఎం దేవాలయంతో పాటుగా మేరిమాత టవర్, రక్షణగిరి, ఇతర క్రైస్తవ మందిరాలను విద్యుత్తు అలంకరణలతో తీర్చిదిద్దారు. ప్రారంభ వేడుకల్లో భాగంగా దివ్య బలిపూజ, ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. దేవాలయానికి ఇరువైపులా పలు రకాల దుకాణాలు ఏర్పాటుతో పాటుగా క్రైస్తవుల రాకతో దేవాలయ ప్రాంగణం సందడిగా మారింది.

టీడీపీతోనే మాదిగల సంక్షేమం సాధ్యం

పెదవేగి, ఏప్రిల్ 29 :ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంతో మాదిగలకు తీరని అన్యాయం జరుగుతోందని వర్గీకరణ జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. పెదవేగిలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'నా ఎస్సీ నా ఎస్టీ' అంటూ బీరాలు పలికే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వర్గీకరణ విషయంలో నాలుక మడత పెట్టాడన్నారు. ఎస్సీ వర్గీకరణ టీడీపీతోనే సాధ్యమనే రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చెట్టి రాజు, పందిటి సుబ్బయ్య వేజెండ్ల సుబ్బారావు, వనం నాగేశ్వరరావు, చెట్టి సుజనరావు, యర్రా నాగమల్లేశ్వరరావు, కొల్లారి రామకృష్ణ, బాలరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ రామకృష్ణ సేవలు ప్రశంసనీయం

ఏలూరు క్రైం, ఏప్రిల్ 29 : ఎక్సైజ్ శాఖలో 32 ఏళ్లపాటు అంకిత భావంతో పనిచేసిన ఎస్‌ఐ నరవా రామకృష్ణ సేవలు ప్రశంసనీయమని ఎస్‌ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు అన్నారు. జిల్లా ఎక్సైజ్‌శాఖలో ఎస్‌ఐగా పనిచేస్తూ ఈనెలలో పదవీ విరమణ చేయనున్న ఎస్‌ఐ రామకృష్ణ ఆయన సతీమణి జయశ్రీలను ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించి సన్మానించి జ్ఞాపికలను అందించారు. విజిలెన్స్ అసిస్టెంట్ కమిషనర్ వి.చంద్రశేఖరరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణ, ఎస్‌ఈబీ అధికారులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ ఎస్‌ఐని సన్మానిస్తున్న ఎస్‌ఈబీ అధికారులు

ఎన్నికల నిబంధనలు మీరిన కాంట్రాక్టు కార్మికుడి తొలగింపు

ఉంగుటూరు,ఏప్రిల్ 29 : కైకరం పంచాయతీలో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్న పోతురాజుల శాంతిరాజును విధుల నుంచి తొలగించామని కార్యనిర్వహణాధికారి నాగేంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో బహిరంగంగా పాల్గొనడంపై వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి తొలగించామన్నారు.

'సూపర్ సిక్స్'తో అందరికీ ప్రయోజనం

కామవరపుకోట, ఏప్రిల్ 29 : సమాజంలో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో అందరికి ప్రయోజనం ఉందని తెలుగుదేశం మండల అధ్యక్షుడు కిలారు సత్యనా రా యణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు గంటా సత్యంబాబు అన్నారు. స్థానిక కొత్తూరు మారుతీనగర్‌లోని టీడీపీ కార్యాలయం వద్ద సోమవారం సూపర్ సిక్స్ పథకాల బ్రోచర్లు ఆవిష్కరించి ఇంటింటికి పంపిణీ చేశారు.

● జీలుగుమిల్లి: కూటమి అభ్యర్థుల్ని గెలిపిస్తే పోలవరం నియోజవకర్గం అభివృద్ధి జరుగుతుందని పోలవరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు అన్నారు. పి.రాజవరం, కామయ్యపాలెం, జీలుగుమిల్లిలో ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ బావమరిది బోపాల్‌తో కలసి ప్రచారం నిర్వహించారు. పలు ఆలయాల్లో పూజలు చేశారు.



పి.రాజవరంలో ప్రచారం చేస్తున్న చిర్రి బాలరాజు, బోపాల్.. జాలిపూడిలో చింతమనేని ప్రచారం

జగన్ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం

ఏలూరు రూరల్, ఏప్రిల్ 29: రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వ్యక్తి జగన్ అని, తన హయాంలో దెందులూరులో అభివృద్ధి అంటే ఏమిటో చూపించానని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని జాలిపూడి, కాట్లంపూడి, మాదేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీనివాసుని కల్యాణోత్సవాలు

ద్వారకాతిరుమల, ఏప్రిల్ 29: శ్రీవారి ప్రధాన ఆలయానికి దత్తత దేవాల యమైన, శతాబ్దాల కాలం నాటి పురాతన చరిత్ర కలిగిన లక్ష్మీపురంలో వెలుగొందుతున్న సంతాన వేణుగోపాలజగన్నాథ వేంకటేశ్వరస్వామి ఆల యంలో శ్రీనివాసుని దివ్య కల్యాణ మహోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆలయంలో ఏడురోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తారు. కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీనివాసుని పెండ్లికుమారుని గాను పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగా చేసి ఉత్సవ ప్రారంభానికి శ్రీకారం చుడతారు. మే 1న ధ్వజారోహణ, 2న ఎదుర్కోలు ఉత్సవం, 3న రాత్రి ఉభయదేవేరులతో స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 4న తిమ్మాపురంలో గరుడోత్సవం, 5న శ్రీచక్రవార్యుత్సవం, ధ్వజ అవరోహణ 6 రాత్రి ద్వాదశకోవెల ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగోత్సవంతో ఉత్సవాలు పూర్తవుతాయని ఈవో త్రినాథరావు తెలిపారు.



జగన్నాథస్వామి, బలరామ, సుభద్రదేవుడు



హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు

నేడు పవన్ పర్యటన విజయవంతం చేయాలి

కొయ్యలగూడెం, ఏప్రిల్ 29 : పవన్ కల్యాణ్ పర్యటన విజయవంతం చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం కొయ్యలగూడెంలో హెలీప్యాడ్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రధాన సెంటర్‌లో పోలవరం ప్రాజెక్టు, నిర్వాసితుల సమస్యలు, ఏజెన్సీ సమస్యలపై ప్రజలనుద్దేశించి పవన్ ప్రసంగిస్తారని తెలిపారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. జనసేన, టీడీపీ నాయకులు ఉన్నారు.

నరసింహుని సేవలో ఆటో రాంప్రసాద్

ద్వారకాతిరుమల, ఏప్రిల్ 29: సుందరగిరిపై స్వయం వ్యక్తునిగా ఉన్న లక్ష్మీనారసింహుని ఆలయాన్ని సినీ క్యారక్టర్ ఆర్టిస్ట్, జబర్దస్త్ ఫేం రాంప్రసాద్ సందర్శించారు. చిన వెంకన్న ఉపాలయంగా మండలంలోని ఐఎస్ జగన్నాథ పురంలో వెలుగొందుతున్న ఈ ఆలయంలో కొలువైన స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోల వరం నియోజకవర్గంలో చిర్రి బాలరాజు నిర్వహించ నున్న ఎన్నికల ప్రచారానికి తరలివెళ్లారు.



నరసింహస్వామిని దర్శించుకున్న ఆటో రాంప్రసాద్

భూముల కబ్జాకే 'ల్యాండ్ టైటలింగ్ చట్టం'

ఏలూరుటూటౌన్, ఏప్రిల్ 29: ప్రజల భూములను కబ్జా చేసేందుకే వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటలింగ్ చట్టం తెచ్చిందని అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎంబీఎస్.శర్మ ధ్వజమెత్తారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బ్లాక్‌మనీతో కొన్న భూములను చట్టపరం చేసుకునేందుకే జగన్‌రెడ్డి అండ్ గ్యాంగ్ కొత్త చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజల్లో భూవివాదాలు సృష్టించి వాటిని కొట్టేసేందుకే ఈ చట్టమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని ఈ చట్టాన్ని ఎందుకు తెచ్చారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. జగన్‌కి ఓటు వేయడం అంటే పౌరుల ఆస్తులపై హక్కులు కట్టబెట్టడానికేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు.



డాక్టర్ ఎంబీఎస్ శర్మ

క్రైం వార్తలు

ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య

ఏలూరు క్రైం, ఏప్రిల్ 29 : కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు తూర్పువీధికి చెందిన గంధం గోపి(28) ఓ ప్రైవేటు కలెక్షన్ ఏజెంటుగా పనిచేస్తున్నాడు. అతడి భార్య, పిల్లలు ఈనెల 25న వేసవి సెలవులు నిమిత్తం బంధువుల ఇంటికి వెళ్లారు. ఇప్పటికే వారి కుటుంబంలో కలహాలు ఉండడంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరి వేసుకున్నాడు. సోమవారం ఇంటి తలుపు తీయక పోవడంతో ఇంటి యజమానికి అనుమానం వచ్చి స్థానికుల సాయంతో తలుపులను పగులగొట్టి చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. ఈ సమాచారం అతడి భార్యకు తెలియజేసి వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. వన్‌టౌన్ సీఐ ఎస్.రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

యువతిపై అత్యాచారం.. ఇద్దరిపై కేసు నమోదు

ఏలూరు క్రైం, ఏప్రిల్ 29 :ఓ యువతికి మాయమాటలు చెప్పి వేరే ప్రాంతానికి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు యువకులపై ఏలూరు దిశ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఏలూరులోని ఒక ప్రాంతానికి చెందిన యువతి. తల్లి మరణించడంతో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటుంది. ఏలూరులోని తంగెళ్ళమూడి ప్రాంతానికి చెందిన శ్యామ్, ఏసురత్నం అనే ఇద్దరు యువకులు పాతసామాన్లు వేరుకుంటూ ఖాళీగా తిరుగుతూ ఉంటారు. వీరిద్దరు ఏలూరు రూరల్ మండలం మాదేపల్లిలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఆ యువతికి మాయమాటలు చెప్పి అక్కడకు తీసుకు వెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధితురాలు ఏలూరు దిశ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

కట్టపొదలవారిగూడెంలో 12 పశువుల మృతి

బుట్టాయగూడెం, ఏప్రిల్ 29:జంగారెడ్డిగూడెం మండలం కట్టపొదలవారి గూడెంకు చెందిన రైతు మేడిని బాబూరావుకు చెందిన 12 పశువులు ఆది, సోమవారాల్లో ఆకస్మికంగా చనిపోయాయి. చనిపోయిన వాటిలో పాడిగేదెలు, చూడి గేదెలు, ఆవుదూడ, గిత్త, గేదె దూడలు ఉన్నాయి. గేదెల మృతికి కారణాలు తెలియక రైతు గగ్గోలు పెడుతున్నారు. లక్షలాది రూపాయలు విలువచేసే గేదెలు మరణించడంతో రైతు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పశువుల మృతికి విషప్రయోగమా? మరేమైనా కారణమా? అనే అనుమానాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. రైతు కూడా గేదెల మృతిపట్ల పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్నట్టు సమాచారం. బాబూరావుకు సుమారు యాభై పశువుల వరకు ఉన్నాయి. వీటిలో పదకొండు గేదెలు, ఒక ఆవుదూడ మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టరు శేఖర్‌దొర వైద్యాధికారి భీమేశ్వరావు సిబ్బందిని రైతు ఇంటికి పంపి వైద్యసేవలు అందిస్తున్నారు. పశువులపై విషప్రయోగం జరగలేదని ఏడీ తెలిపారు. ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న పశువుల నుంచి రక్తం, నీరు, మేత శాంపిల్స్‌ను సేకరించి పరీక్షా కేంద్రానికి పంపించామని, పూర్తి వివరాలు పరీక్షల్లో తేలతాయన్నారు. బాధిత రైతును టీడీపీ నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్ తదితరులు పరామర్శించారు.

కోళ్ల వ్యర్థాల వాహనం పట్టివేత

పెదపాడు, ఏప్రిల్ 29 : చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు కుళ్లిన కోడి వ్యర్థాలను లారీలో తరలిస్తుండగా పెదపాడు పోలీసులు వాహనాన్ని స్వా ధీనం చేసుకుని లారీ యజమాని, డ్రైవర్, చెరువు యజమానిపై సోమవారం కేసు నమోదు చేశారు. పెదపాడు ఎస్ఐ కె.శుభశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిని వేధించిన యువకుడికి జైలు శిక్ష

ఏలూరు క్రైం, ఏప్రిల్ 29 : ఓ యువతిని వేధించిన యువకుడికి నేరం రుజువు కావడంతో ఆ యువకుడికి నాలుగు సంవత్సరాల నెల రోజులు జైలు శిక్ష, రూ.12వేల జరిమానా విధిస్తూ ఏలూరులోని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్ వాసుదేవ్ సోమవారం తీర్పు చెప్పారు. జంగారెడ్డిగూడెం మండలంలోని ఒక ప్రాంతానికి చెందిన యువతి జంగారెడ్డిగూడెంలోని షాపింగ్ మాల్‌లో పనిచేసేది. జంగారెడ్డిగూడెంకు చెందిన దోమతోటి విజయ్‌కుమార్ అనే యువకుడు ఆమెకు మాయమాటలు చెప్పి ప్రేమించాడు. అతడు మోసపూరితమైన స్వభావం కలవాడని గ్రహించి అతడి నుంచి దూరం వెళ్ళిపోయింది. వేరే సంబంధం చూస్తున్న తరుణంలో విజయ్‌కుమార్ అసభ్యకరమైన సందేశాలు పంపి ఆమె ప్రతిష్టను దెబ్బతీయడం ద్వారా వేరే వ్యక్తితో వివాహ బంధాన్ని చెడగొట్టాడు. ఈ ఘటనపై జంగారెడ్డిగూడెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 2020లో కేసు నమోదు చేశారు. ఈ కేసును ఏలూరులోని దిశ డీఎస్పీ ఎస్.మురళీకృష్ణ, ఇన్‌స్పెక్టర్ విశ్వం దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు ఏలూరులోని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. నిందితుడైన విజయ్‌కుమార్‌పై నేరం రుజువు కావడంతో నాలుగు సంవత్సరాల ఒక నెల రోజులపాటు జైలు శిక్ష, రూ.12 వేల జరిమానా విధిస్తూ జడ్జి వాసుదేవ్ తీర్పు చెప్పారు.

మనస్తాపంతో యువతి ఆత్మహత్యాయత్నం

ఏలూరు క్రైం, ఏప్రిల్ 29:ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరించడంతో ఓ యువతి తీవ్ర మనస్తాపానికి గురై పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి సోమవారం సాయంత్రం పాల్పడింది. ఏలూరు రూరల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిని ఏలూరు రూరల్ మండలం పాలగూడెంకు చెందిన గరికపాటి రాజుఅనే యువకుడు ప్రేమ పేరుతో ఆమెకు మాయమాటలు చెప్పి కొంతకాలం నుంచి వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. అతడు పెళ్లికి నిరాకరించి.. వేరే యువతిని పెళ్లి చేసుకున్నానని చెప్పుకొచ్చాడు. కుమార్తెను పెళ్లి చేసుకుంటానని మోసగించిన రాజుపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె తల్లి కోరారు. మనస్తాపానికి గురైన ఆ యువతి సోమవారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఏలూరులోని ఓ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం చికిత్స పొందుతుంది.

ఆర్టీసీ బస్సు- కారు ఢీ..


ఏలూరు క్రైం, ఏప్రిల్ 29 : ఎదురెదురుగా ఆర్టీసీ బస్సు, ఒక కారు ఢీ కొనడంతో ఆ రెండు వాహనాల కొంతభాగం పాటు ధ్వంసమయ్యాయి. విజయవాడ నుంచి విశాఖపట్టణానికి ఆర్టీసీ ఇంద్రా బస్సు వెళ్తుంది. ఆశ్రం ఆసుపత్రి లోంచి ఓ వైద్యుడు తన కారుతో ఏలూరుకు సోమవారం సాయంత్రం వెళ్తున్నారు.మార్గమధ్యలోని టింబర్‌డిపో సమీపంలో ఈ రెండు ఎదురెదురుగా ఢీ కొనడంతో రెండు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై సోమవారం రాత్రి తొమ్మిది గంటలవరకు ఏలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. బస్సులో ఉన్నవారు కాని, కారులో ఉన్న వారికి గాని గాయాలు కాలేదని రూరల్ పోలీసులు తెలిపారు.

ఎస్‌ఈబీ దాడులు

ఏలూరు క్రైం, ఏప్రిల్ 29 : జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లా ఎస్‌ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ఎస్‌ఈబీ బృందాలు దాడులు నిర్వహించాయి. జిల్లాలోని ఏడు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 15 కేసులు నమోదు చేశారు. జిల్లాలోని చింతలపూడి, భీమడోలు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం, ఏలూరు, కైకలూరు ఎస్‌ఈబీ పోలీస్ స్టేషన్ అధికారులు, చెక్ పోస్టుల వద్ద సిబ్బంది కలిసి ఈ దాడులు నిర్వహించారు. ఐదు కేసులు నమోదు చేసి 10.5 సారా స్వాధీనం చేసుకున్నారు. మరో రెండు కేసులు నమోదు చేసి 2,800 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేశారు. 25 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు తెలిపారు.

ఆసుపత్రిలో పనిచేయని బర్న్ వార్డు ఏసీలు

ఏలూరు క్రైం, ఏప్రిల్ 29 : ఇంటిలో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ, ఆమె మనుమరాలు తీవ్ర గాయాలపాలయ్యారు. ఏలూరు చాణుక్యపురి కాలనీ రెండో లైన్‌లో నివాసం ఉంటున్న కండెపు ప్రకాశరావు వ్యవసాయం చేస్తూ ఉంటారు. ఆయన భార్య ఝాన్సీలక్ష్మి సోమవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఇంటిలో వంట చేసేందుకు గ్యాస్ స్టౌ వెలిగించారు. ఆమె మనుమరాలు మోరంపూడి సాన్విక హైదరాబాద్ నుంచి పోలవరం రాగా అక్కడ నుంచి ఆదివారమే వేసవి సెలవులు నిమిత్తం ఝాన్సీలక్ష్మి తన ఇంటికి తీసుకువచ్చారు. వంట గ్యాస్ లీకై మంటలు అంటుకోవడంతో వీరిద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరోవైపు అగ్ని ప్రమాద సమాచారం అందుకున్న ఏలూరు ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఎంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గ్యాస్ లీకై పక్కనే ఉన్న ఫ్రిజ్‌కు మంటలు అంటుకోవడంతో ఆ మంటలు వ్యాప్తి చెంది వారిద్దరికీ గాయాలయినట్టు గుర్తించారు. ప్రస్తుతం ఝాన్సీలక్ష్మి, ఆమె మనుమరాలు సాన్విక ఏలూరు ప్రభుత్వాసుప త్రిలో చికిత్స పొందుతు న్నారు. ఇదిలా ఉండగా ఆసుపత్రిలో బర్న్ వార్డులో ఏర్పాటు చేసిన ఏసీలు పనిచేయక పోవడంతో గాయాలతో ఉన్న వీరిద్దరు ఆర్తనాదాలతో తల్లడిల్లిపోయారు. ఈ సమాచారం ఆసుపత్రి అధికారులకు తెలియజేయడంతో వాటిని మరమ్మతులు చేయించడానికి చర్యలు చేపట్టారు. మరోవైపు టూటౌన్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ సాధిక్ తన సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.



ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీలక్ష్మి, సాన్విక



నరసింగపాలెం సభలో మాట్లాడుతున్న టీడీపీ నేత విజయ్‌ముత్తారెడ్డి

జనసేనలోకి 200 మంది చేరిక

చింతలపూడి, ఏప్రిల్ 29: చింతలపూడి మండలంలో వైసీపీ నుంచి కూటమిలోకి వలసల జోరు పెరిగింది. మండలంలోని ప్రగడవరం పంచాయతీ, నరసింగపురం, పోనుకుమాడు గ్రామాల్లో వైసీపీకి 200మంది రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరుతున్నట్టు జనసేన నాయకులు మేకా ఈశ్వరయ్య, కరాటం రాంబాబు ప్రకటించారు. టీడీపీ నేత జె.ముత్తారెడ్డి మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపునకు సహకరించాలన్నారు.

పెదనిండ్రకొలను గ్రామంలో..

ఉంగుటూరు :ఉంగుటూరు జనసేన కార్యాలయంలో సోమవారం నిడమర్రు మండలం పెదనిండ్రకొలను గ్రామంలోని పలు వర్గాలు జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెనుమాక కొండబాబు, ములగల శ్రీను తదితరులు పార్టీలో చేరారు.

గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులకు జనసేన తీర్థం

ఉంగుటూరు, ఏప్రిల్ 29 : భీమడోలు మండలం గుండుగొలను గ్రామ గాయత్రి విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అలుగోలు వెంకటరాజుతో పాటు సంఘ సభ్యులు జనసేన పార్టీలో చేరారు. ఉంగుటూరు జనసేన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

కొయ్యలగూడెం పట్టణంలో..

కొయ్యలగూడెం, ఏప్రిల్ 29: పవన్‌కల్యాణ్ సిద్ధాంతాలునచ్చి అనేక మంది జనసేన పార్టీలోకి చేరుతున్నారని డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. సోమవారం స్థానిక కొయ్యలగూడెం పట్టణంలో జనసేన నాయకుడు దుగ్గిన శ్రీను ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు జనసేన పార్టీ సిద్ధాంతాలునచ్చి పార్టీలో చేరుతున్నట్టు కృష్ణబలిజ సంఘం నాయకుడు గడ్డం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు, నాయుడు దుర్గారావు తదితరులు ఉన్నారు.

వైసీపీకి పలువురి రాజీనామా

కొయ్యలగూడెం, ఏప్రిల్ 29: వైసీపీకి రాజీనామా చేశామని, స్థానిక ఎమ్మెల్యే విధానాలు నచ్చక రాజీనామా చేశామని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి తాడికొండ మురళీకృష్ణ సోమవారం తెలిపారు. ఆయనతో పాటు బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ గోఖలే, వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు పుణ్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి చిన్నం గంగాధరం, గవరవరం మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లవరపు రామకృష్ణ, పవన్‌యూత్ మాజీ అధ్యక్షుడు సుబ్బారావు, యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు పట్టపగల శ్రీనివాస్, కండెల్లి శివ, చందా శ్రీనివాస్ ఉన్నారు. తామంతా జనసేన పార్టీలో చేరతామని తాడికొండ మురళీ తెలిపారు.

జిల్లా అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ?

» టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్‌చంద్రశేషు సవాల్

ఏలూరుటూటౌన్/ బుట్టాయ గూడెం, ఏప్రిల్ 29 : లోకలా నాన్‌లోకలా అని కాదు జిల్లా అభివృద్ధిపై చర్చకు రావాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్‌చంద్రశేషు సవాల్ విసిరారు. సోమవారం ఏలూరు, జంగారెడ్డిగూడెంలోని కూటమి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ క్యాంపు కార్యాలయాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరులో ఆయన మాట్లాడుతూ మహేష్‌యాదవ్ స్థానికుడు కాదని పదేపదే వైసీపీ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ అనడాన్ని ఖండించారు. మీ నాన్న జడ్పీటీసీగా నాన్‌లోకల్‌లో పోటీ చేయలేదా అని ప్రశ్నించారు. మీ తండ్రి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా జిల్లాలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పాలని అన్నారు. టీడీపీ హయాంలో జిల్లా ఏ విధంగా అభివృద్ధి చెందిదో మేము వివరిస్తామని.. చర్చకు రావడానికి సిద్ధమన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆయ న మాట్లాడుతూ అధికార పార్టీ వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వలంటీర్లతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారన్నారు. జనసేన నాయకుడు చింతల నాని, మీడియా కో-ఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి మహేష్‌యాదవ్‌ను నాన్ లోకల్ అంటూ పిచ్చి ప్రేలాపనలు చేయడం తగదన్నారు.



జంగారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్యామ్‌చంద్రశేషు

పరిసరాల పరిశుభ్రంతో వ్యాధులు దూరం

ఉంగుటూరు, ఏప్రిల్ 29:పరిసరాల పరిశుభ్రంతో వ్యాధులు దూరమవుతాయని, డ్రై డేను పాటిద్దాం-దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికడదామని తాడేపల్లిగూడెం మలేరియా యూనిట్ ఉపఆరోగ్య అధికారి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. సోమవారం నీలాద్రిపురం, మధ్యగూడెం గ్రామాల్లో కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మలేరియా సబ్ యూనిట్ ఉప అధికారి యేలూరి వెంకట లక్ష్మణరావు మాట్లాడారు. ఆయా గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి డ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై అవగాహ కల్పించారు. ర్యాలీలో ఆరోగ్య పర్యవేక్షకులు కె.సత్యనారాయణ, గ్రామ ఆరోగ్య కార్యకర్తలు అమరావతి, రమాదేవి, ఆశా కార్యకర్తలు మరియమ్మ, ప్రియాంక, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదుర్గ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నృత్య దినోత్సవం

ఏలూరు కల్చరల్, ఏప్రిల్ 29: స్థానిక వైఎంహెచ్ఏ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం వైఎంహెచ్ఏ ఆధ్వర్యంలో ప్రపంచ నృత్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందమందికిపైగా నాట్యకళాకారులు చేసిన నాట్యప్రదర్శనలు సమ్మోహితులను చేసింది. ఆహుతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కూచిపూడి, జానపదం, పలు నృత్యప్రదర్శనలు రంజింప చేశాయి. అనంతరం పలువురు నాట్య గురువులను ఘనంగా సత్కరించారు. వైఎంహెచ్ఏ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు వై.సోమలింగేశ్వరరావు, కేవీ సత్యనారాయణ, కేపీ వెంకటరమేష్, గాదంశెట్టి శ్రీనివాసరావు, మజ్జి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

ఏలూరు రూరల్, ఏప్రిల్ 29: స్థానిక టూటౌన్, కబడ్డీగూడెం-2 అంగన్‌వాడీ కేంద్రం వద్ద సోమవారం ఐదేళ్లు నిండిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.మౌనిక ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. చిన్నారులకు ఆటపాటలు, మాటలు, కథల ద్వారా చదువుపై ఆసక్తి పెంచేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కేంద్రాల్లో భయంతో, ఒత్తిడితో కాకుండా చదువుపై ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మూడేళ్ళు నిండిన చిన్నారులు అందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం ఐదేళ్ళు నిండిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పి.హైమావతి, టి.సుకన్య, ఈ.స్వర్ణలత, ఎస్.నాగమణి, మంగమ్మ, మల్లీశ్వరి, తేజభవానీ, సుమలత తదితరులు పాల్గొన్నారు.